ANDHRA BHOOMI Phone: Editorial — 74008
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Largest Circulated Telugu Daily Published From The Capital

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఉదయం * * Regd. A-309

కేన్సరుకి ఉత్తమ చికిత్స

కేన్సరుకు సరియైన చికిత్స అలిశాయుర్వేదములోనే ఉన్నది. రోగి మంచము పట్టనిచో, ఒంటిలో నీరుపట్టనో, చికిత్స సులభము. సాధారణముగా బాధలు మొదటినికంటె దినములలోనే పోవును.

వైద్యము ఉదయము 8 నుండి 11 గం॥ వరకు

ఖండవల్లి రాజారావు

8-1-328 శివాజీనగర్ (ఇమాంబావిడి)

సికింద్రాబాదు

జనత

వార్తా వారపత్రిక

చక్కని ముఖచిత్రం విమర్శనాత్మకమైన వ్యాసాలు ఆకర్షకమైన శీర్షికలతో వెలువడింది. విడిప్రతి 10 పైసలు సాలు చందా రు. ఏ అన్నిచోట్లా ఏజెంట్లు విలేకరులు కావాలి.

రఘు పబ్లికేషన్స్

787, తుర్రెబాజ్ ఖాన్ రోడ్డు

హైదరాబాద్ - 1

(B.A.P.)

నంపుటి 6 ; సంచిక 243 ★ సికిందరాబాద్ 7-6-1966 మంగళవారం ★ 4 పేజీలు: 8 పైసలు

ప్రభుత్వ నిర్ణయానికి విదేశాల ఒత్తిడి కారణం కాదు

రూపాయి విలువ తగ్గింపు పై కేంద్ర ఆర్థిక మంత్రి స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి.ఐ)

రూపాయి విలువ తగ్గించాలన్న నిర్ణయాన్ని విదేశాలవారు ఒత్తిడిచేస్తేతీసుకొన్నదికాదనిఆర్థికమంత్రి శ్రీశచీంద్రచౌదరి నేడు ఖండితంగా ప్రకటించారు.

"రూపాయివిలువ కాపాడవలసిన మార్గాన దేశ గౌరవాన్ని కాపాడటం లేదని ప్రజలు అనుకోవద్దు" అని ఆయన అన్నారు.

క్రిక్కిరిసిన పత్రికావిలేకరులగోష్ఠిలో మాట్లాడుతున్న శ్రీ చౌదరి రూపాయి విలువ తగ్గించాలన్న నిర్ణయం ప్రభుత్వం ఎంతో జాగ్రత్తగా ఆలోచించి గైకొన్నదని అన్నారు.

ఈ విషయాన్ని గురించి అంతర్జాతీయ ద్రవ్యనిధినలహా ఇవ్వలేదని చెపనను. కాని ఇంత మేరకు తగ్గించాలని వారేం అనలేదు. అంతేకాక రూపాయివిలువతగ్గిస్తే కాని అదిచేస్తాం ఇది చెయ్యం అని బెదరించమా లేదు అని చౌదరి చెప్పారు.

ఇంతకాలం వేచిఉన్న తర్వాత ప్రభుత్వం ఇప్పుడు ఈ నిర్ణయం గైకొనకుండా ఉన్నటయితే కొంత కాలం అయిపోయాక దిగుమతులు అసలులేకుండా పోయి అనేకమంది నిరుద్యోగులైపోయే ప్రమాదం వచ్చేదని అన్నారు

ధరల పెరుగుదల

దేశంలో ఉత్పత్తి అయిన వస్తువుల ధరల పెరుగుదల ఒక క్రమ పద్ధతి అనేది ఉండదని ఆర్థిక పరిస్థితితో దానికి అసలే నిమిత్తంలేదని ఆర్థిక మంత్రి అన్నారు. ఎరువులు కిరసనాయిలు నూనె గింజలకంటె అత్యవసర వస్తువుల ధరలలో సబ్సిడీఇవ్వడంద్వారా ప్రభుత్వం ధరలను అదుపులో పెట్టడానికి చర్యలు గైకొనగలదని ఆయన అన్నారు.

కాక తైలాల ధరలు చాలా ఎక్కువగా ఉండటాన్ని గురించి ప్రస్తావిస్తూ ఆర్థిక మంత్రి ప్రభుత్వం కొబ్బెర, మామిడిగింజల దిగుమతి చేయగలదని అన్నారు

విరివిగా దిగుమతులు

మరో పక్షం రోజులలో దిగుమతి నిర్బంధాలను ప్రభుత్వం సడలించగలదని ఆర్థిక మంత్రి. ఆర్థిక శాఖలో ఆర్థిక వ్యవహారాలశాస్త్రజ్ఞుడు శ్రీ భూతలింగం చెప్పారు. పరిపాలనా సంబంధమైన ఆలస్యాలు లేకుండా ఇంచుమించు విరివిగా వాడకంలోకి దిగుమతి లైసెన్సులివ్వాలని మా ఉద్దేశ్యం అని చౌదరి అన్నారు. అంతిమాత్రాన అవసరమైన దిగుమతులను అనుమతిస్తామని అన్నారు.

ధరలపైన ఈ నిర్ణయం ప్రభావం ఎలా ఉంటుందని ప్రశ్నించగా మనం ఒక నిర్ణయాన్ని గైకొనేటప్పుడు దానివల్ల కలిగే బహుముఖ పరిణామాలనుగురించి ఆలోచించము, మార్గంగా మాత్రమే చూస్తాము. తర్వాత ఎక్కడైనా చెడుపరిణామాలు కానవచ్చినట్లయితే వాటిని తొలగించడానికి యత్నిస్తామన్నారు.

వాడక వస్తువుల ధర పెరుగుదల

బొంబాయి జూన్ 6 (యు. ఎన్. ఐ)

దిగుమతి చేసిన వినియోగ వస్తువులు విక్రయించే నేవీ మెంట్ హోల్డర్లు రూపాయి విలువతగ్గించారని తెలియడంతో ధరలు పెంచేశారు.

అరు రూపాయలకు ప్యాకెట్ చొప్పునదొరికేవిల్కిన్సన్ బ్లేడ్లు రూపాయలు ప్యాకెట్ చొప్పున అమ్ముతున్నారు చెక్లెట్ ఇంకా ఇతరరకాల విదేశీ వేడ ధరలుకూడా పెంచారు.

పరిమళ ద్రవ్యాలు, పెనిటిబ్యాగులు పిల్లలఆటబొమ్మలు మొదలైన వస్తువుల ధరలుకూడా పెరిగాయి.

కలకత్తా:- దుకాణాలలో విల్స్ చేసిన పెట్టెన ఆహార పదార్థాలు ఇంకా ఇతర వినియోగ వస్తువుల ధరలు 80 నుండి 40 శాతం పెరిగాయి

భారీయెత్తున వ్యాపారం చేసే డిపార్టుమెంటల్ స్టోర్సు మరియు పెద్ద మూపేరు చాలామంది దుకాణదారులు జామ్ జెల్లీ ప్రత్యేక రకం పిక్కట్టు పాలశిశువులు టిన్నుమొదలైన వాటిని అమ్మడానికి నిరాకరించారు.

మోటారుకారు సామాన్లు విక్రయించే చిన్న దుకాణాలలో అసలు వ్యాపారమే సాగలేదు.

పప్పుల ధరలు నిన్నటికి వేటికి కిలోకు 60 పైసలు చొప్పున పెరిగిపోయాయి. సిగరెట్ ధరలు పెరిగినట్టు లేదు, కాని కొద్దిపాటి సారాయిలు మాత్రం లెట్టేపు ధరకు అమ్ముతున్నారు.

వెండి బంగారు ధరలు వివరీతంగా పెరగసాగాయి. 14 క్యారెట్లబంగారం నిన్నటి వరకూ 10 గ్రాములకు 79 రూపాయలుండగా నేడు వారే 81 రూపాయలకు పోయింది

మనదేశంలోనే తిరిగే విమానాల ప్రయాణ ఛార్జీలను కూడా పెంచేశారు ఇక విదేశ ప్రయాణాల విషయంలో పైకి చెప్పాలు దాదాపు రెట్టింపు పెరిగాయి. బొంబాయినుండి న్యూయార్క్ ప్రయాణఛార్జీ లోగడ 2 827 రూపాయలుండేది ఇప్పుడు 4 462 రూపాయలైంది

రూపాయి విలువతగ్గించారని తెలియగానే అంతర్జాతీయ పై మానిక రవాణా సంస్థలు బొంబాయిలో సమావేశమై

(మిగతా 8వ పేజీలో)

ఢిల్లీ తదితర నగరాలలో స్వల్ప భూకంపం

న్యూఢిల్లీ జూన్ 6 (పి టి ఐ)

ఢిల్లీలోను, కాశ్మీర్ పంజాబ్ లలోని పలు ప్రదేశాలలోనూ నేటిమధ్యాహ్నం భూమి కంపించింది

శ్రీనగర్ లో ఒకమ్యూజియం భవనం దెబ్బతిన్నది. మధ్యాహ్నాలు కప్పుకూలిపోగా పలు గోడలు బీటలు వారాయి. నగరంలోని మూడూరు వందతళ్ళు బాగా బీటలు వారాయి ఒకటిన్నర నిముషం సేపు భూమి కంపించింది జమ్మూ నగరంలో నహా పలు తావులలో భూకంపం వల్ల ఆస్తినష్టమైనట్టు వార్తలు వచ్చాయి

చండిగడ్ లోని పెక్రకేరియట్ భవనం కంపించింది.

అమృత్‌సర్ లూడియానా పఠాన్‌కోట్ లాహోర్ రావల్పిండి మొదలైన నగరాలలోకూడా భూమి కంపించింది

అమెరికా రోదసీ యాత్రికులు భూమికి తిరిగిరాక

కేప్ కెన్నెడి జూన్ 6 (ఎ.పి)

అంతరిక్షంలో 72 గంటల 21 నిముషాలసేపు గడిపిన అనంతరం అమెరికా వ్యోమగాములు స్కాట్ కార్ప్, పెర్రీస్ ఉభయులూ నేడు భూమికి తిరిగి వచ్చారు.

అట్లాంటిక్ సముద్రంలో నిర్ణీతస్థలానికి రెండుమైళ్ళ దూరాన వారి రోదసీ నౌక దిగింది.

వేలాదిమంది ప్రజలు వారికి స్వాగతం చెప్పారు.

స్వరణ్ సింగ్ ఢిల్లీ చేరిక

న్యూఢిల్లీ, జూన్ 6 (పిటిఐ)

పారిస్, లండన్ ల పర్యటన ముగించుకుని విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేటి ఉదయం ఇక్కడికి తిరిగి వచ్చారు.

భారత ఫ్రాన్సు దేశాలకు పరస్పరం ఆసక్తిగల విషయాలపై అక్కడి ప్రభుత్వంతో చర్చలు జరపడానికి వెళ్ళిన ప్రతినిధి వర్గానికి శ్రీ స్వరణ్‌సింగ్ నాయకత్వం వహించారు.

విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ సి. ఎస్ ఝా కూడా నేడు పారిస్ నుండి తిరిగి వచ్చారు.

సైగాన్ పాలకవర్గంలో పదిమంది పౌరులకు స్థానం

సైగాన్ జూన్ 6 (ఎ. పి)

సైగాన్ సైనిక పాలకవర్గంలో పదిమంది నివిలియన్లను చేర్చుకొనడానికి నేడు దక్షిణ వియత్నాం ప్రభుత్వం ఆమోదించింది. కాని, వీరిలో అతివాద బౌద్ధు లెవ్వరూ లేరు.

ఈ చర్యవల్ల సమైక్య బౌద్ధారాము, సైనికప్రభుత్వానికి మధ్యరాజకీయంగా రాజీకుదిరే అవకాశాలు పూర్తిగా అంతరించి పోయాయి.

కొత్తగా చేర్చుకొంటున్న ఈ పదిమందిలో మితవాద బౌద్ధులు, కేథలిక్కు కాథ్ డియా, హోహావోహ్ జాతుల ప్రతినిధులు ఉన్నారు.

కొత్తగాచేర్చుకోవలసినవారి పట్టికను నేటి ఉదయం 84 గురు సభ్యులు గల సైనిక దళాల మండలికి పరిశీలనార్థం సమర్పించారు.

రూపాయి విలువ తగ్గింపు 'స్వయం సహాయక చర్య'

రిజర్వు బ్యాంకు ప్రతినిధి వివరణ

బొంబాయి, జూన్ 6 (పి.టి.ఐ)

రూపాయి విలువను తగ్గించడం "స్వయం సహాయక చర్య" అని రిజర్వు బ్యాంకు నేడు ప్రకటించింది. "విదేశ సహాయంలో కమిత్తలేకుండా ఈ చర్య గైకొనడం అవసరమైనది" వాస్తవంగా దీనివల్ల విదేశ సహాయంపై ఆధారపడే పరిస్థితికొంతతగ్గుతుందని రిజర్వుబ్యాంకు ప్రతినిధి చెప్పారు.

బ్యాంకుకు ప్రధాన కార్యాలయంవద్ద హడావిడిగా పర్యాటు చేసిన ప్రతినిధి విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆ ప్రతినిధి పైవిధంగా చెప్పారు.

ఎగుమతులద్వారా లభించే మొత్తాలు దిగుమతి కార్యక్రమ నిర్వహణ వ్యయానికి సరిపోవడం లేదని ఆయన చెప్పారు. ప్రపంచ మార్కెట్‌లో మన దేశ వస్తువులు మరింత గట్టిగా పోటీకి నిలబడాలంటే ఇతర చర్యలతోపాటు ఇదికూడా అవసరమని ఆయన వివరించారు బంగారం వంటి వాటిని దొంగరవాణా చేయడం ద్వారా దొంగతనంగా చేస్తున్న సంపాదనలను అరికట్టడానికి కూడా దీనివల్ల వీలు కలుగుతుంది. రూపాయి విలువ తగ్గింపువల్ల జీవన వ్యయం పెరిగేమాట నిజమే అయినప్పటికీ, ఆహారధాన్యాల ధరలు పెరగబోవని ప్రకటించడం ద్వారా దానికికూడా ప్రభుత్వం సహాయక చర్యలు గైకొంటున్నదని ఆయన చెప్పారు.

ఎంతోకాలం నుండి మనం ఎగుమతి చేస్తున్న తేయాకు మొదలైనవి విదేశ మార్కెట్‌కు వస్తువులకు పెద్దగా ఎగుమతి అయి అవకాశం దొరికినప్పుడు ఇప్పటికి ఎగుమతులు కూడా అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు

ప్రపంచ మార్కెట్‌లో కంటె దేశంలోనే ఎక్కువధర ఉండడంవల్ల ఎగుమతులనుట్టి అసక్తి ఉండదని. ఇప్పుడయితే ఉత్పత్తి దారులకి ఎగుమతి వ్యాపారికి కూడా అధిక అదికంగా ఉంటుందని ఆయన చెప్పారు. అదనంగా 12 వస్తువులపై ఎగుమతి సుంకాలు విధించినా ఎగుమతుల పన్న చేలవు గడువు రద్దుచేసినా లాభం ఉంటుందని ఆయన వివరించారు. ఉదాహరణకు జనపనార ఉత్పత్తుల ఎగుమతిలో 12 లేక 18శాతం వంతు లాభం మిగులు తుందని దిగుమతి అయే వస్తువులతో తయారుచేసే మేలు రకం వస్త్రాల ధర పెరుగుతుందనే సందేహానికి ఆస్కారం లేదని ఆయన అన్నారు.

వస్తు ధర పెరిగినప్పటికి భారత పత్తి మిల్లుల సమాఖ్య వసూలు చేసే లెవీ రేటెంపుకు మీహాయింపడం ద్వారా దానిని చాలా వరకూ పుడ్చుకోవచ్చని ఆయన వివరించారు.

ముడి పదార్థాలు, యంత్రాల ధర పెరుగుతుందనే పారిశ్రామిక వేత్తల ఆందోళనను ప్రస్తావించగా అది కొంత వరకు నిజమే అయినప్పటికీ ఎగుమతుల అర్జనల ద్వారా అధిక లాభం లభించడం వల్ల అది కొంత పూడుతుందని రిజర్వు బ్యాంకు ప్రతినిధి చెప్పారు.

పరిశ్రమల బారికి ఆర్థికఇబ్బంది తొలగక పోతే రుణ సౌకర్యాలకల్పనపై ఆంక్షలను సడలిస్తారా అని ప్రశ్నించగా రిజర్వుబ్యాంకు మొండి వైఖరి అవలంబించదని ఆయన చెప్పారు. అంతకు మించి స్పష్టంగా ఆయన ఏమీ చెప్పలేదు

ముడిపదార్థాల దిగుమతి నిబంధనల సడలింపు

న్యూఢిల్లీ, జూన్ 6 (పి. టి. ఐ యు. ఎన్. ఐ)

పాక్షికంగా కానీ పూర్తిగా కానీ ముందుపడిన పరిశ్రమలకుముడిపదార్థాలు పరికరాలు మొదలైనవి నిత్యారగతిని దిగుమతి అయేట్లుగా చూడాలని ప్రభుత్వశాఖల కార్యదర్శులతో కూడిన కమిటీ నేడు నిర్ణయించింది

దిగుమతుల నిబంధనలను సడలించాలనే విధానాన్ని పురస్కరించుకుని ఈ నిర్ణయం జరిగింది.

పరిశ్రమలు తమ అవసరాలను గురించి సాంకేతిక శాఖవృద్ధి శాఖ డెవెలెప్‌మెంట్ వివరాలు వివరాలు అందజేయాలి.

లోగడే దిగుమతి లైసెన్సులు పొందినవాటిలో కొంత మేరకు సరకు రవాణా చేసుకుని ఉంటేమిగతా సంగతుకు కొనిలేని సెన్సులను సవరించాలని నిర్ణయించారు,

లోగడ అనుకున్న మేరకేవిదేశీమారక ద్రవ్యాన్ని చెల్లించడానికి వీలుగా వాటిని సవరిస్తారు.

వంటకు ఉపయోగించే మాసెలతో సహా డీజిల్ ఆయిల్. కిరసనాయిలును సమృద్ధి చేయాలని నిర్ణయించారు.

విద్యా సంస్థలు. గ్రంథాలయాలు, మొదలైనవి గ్రంథాలను సమృద్ధిగా దిగుమతి చేసుకోవడానికి కూడాలైసెన్సులు మంజూరు చేస్తారు.

హ్యూస్టన్‌నగర మంతటా వేలాది బౌద్ధుల ప్రదర్శనలు

హ్యూస్టన్ దక్షిణవియత్నామ్ జూన్ 6 (రాయిటర్)

అరువు తెచ్చిన ఇక్కడి వ్యవహారాలను తిరిగి హస్తగతం చేసుకోవడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ధృడంగా ఎదుర్కొనడానికై వేలాది బౌద్ధులు సంకటులుగా నేడు నగర వీధుల్లోకి వచ్చారు.

సైనిక ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ప్రదర్శనలను అరువుచేయడానికి హ్యూస్టన్ లో ఉన్న వాలుగువేల మంది వియత్నాం సైనికులు వివిధమైన ప్రయత్నమూ చేయలేదు.

ఆగడాలు కొప్పువత్తులు దరించిన ఈ బౌద్ధ పరివారాలు నగర ముఖ్య వీధులన్నిటిలోనూ నిండిపోయి రాళ్ళపోకలను పూర్తిగా నిలిపివేశాయి.

నగరంలోని ప్రధాన వ్యాపార కేంద్రాలలో బూడిద పసుపుపచ్చంగు వస్త్రాలు ధరించిన బౌద్ధవితుపులు నిశ్శబ్దనినాదం ప్రదర్శనలు జరుపుతున్న బౌద్ధ పరివారాల ప్రక్కన మౌనంగా నిలబడి తమ వ్యతిరేకతను తెలియజేశారు.

హ్యూస్టన్ ప్రాంతంలో ప్రభుత్వానికి అమెరికాకు వ్యతిరేకంగాజరిపి ప్రదర్శనలన్నీ చట్టవిరుద్ధమైనవిగా పరిగణిస్తామని నిన్న సైగాన్ ప్రభుత్వం చేసి ఉత్తర్వును ఉల్లంఘిస్తూ కేటిప్రదర్శనలు జరిగాయి.

దేశంలో ఆందోళన, అమెరికాలో హర్షం

ప్రభుత్వ నిర్ణయంపై వివిధ వర్గాల వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, జూన్ 6 (పి.టి.ఐ, యు.ఎన్.ఐ.)

రూపాయి విలువ తగ్గించినందుకు దేశంలో దాదాపు అన్ని వర్గాలూ ఆందోళన వ్యక్తంచేస్తే అమెరికాలో మాత్రం ప్రభుత్వ వర్గాలు హర్షం ప్రకటించారు

రూపాయి విలువ తగ్గించాలని అమెరికా ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఉమ్మడిగా సూచించిదని "ఎకానమిస్ ఆఫ్ లండన్" పత్రికగత వారంలో ఒక వ్యాసంలో రువవరించింది.

విదేశ పెట్టుబడి దారులకు ఈ చర్య ప్రోత్సాహం కల్పించగలదన్న ఉద్దేశంతో ఈ చర్యలు సూచించారని ఆ పత్రిక వ్రాసింది

రూపాయి విలువ తగ్గింపు పరిణామంగా ఇండియాకు ఆర్థిక సహాయం ఇక త్వరలోనే ప్రకటన వెలువడగలదని న్యూయార్క్‌లో కానిస్తున్నట్టు పిటిఐ వేలిఖిత శ్రీ రాఘవన్ వ్రాశారు. రూపాయి విలువ తగ్గింపు ప్రతిపాదన జెల్ నివేదికలోని ప్రధానాంశాలలో ఒకటని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఈ ప్రతిపాదనను వ్యతిరేకించినా శ్రీ రామన్ వెల్లడిచేసారు

రూపాయి విలువ తగ్గింపు తప్పనిసరి అవసరమైనదని అమెరికా ఉన్నదని ఆ వార్తాపత్రిక అభిప్రాయపడింది. ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ భూతలింగం ప్రతిపక్ష విలేకరులకు సమావేశంలో యత్నేశారు.

ఇంత పెద్ద మొత్తంలోటు వర్షడడం దీని ఎరుగని విషయమా అనిప్రశ్నించగా 'దాదాపు అంతే' అని ఆయన సమాధానమిచ్చారు.

కాంగ్రెసు పక్షాల ఆందోళన

కాంగ్రెసు పార్లమెంటరిపార్టీ పక్షాలలో చాలా మంది ప్రభుత్వ చర్యపై తమ ఆందోళనను ప్రకటించారు. వచ్చే ఎన్నికలపై ఈ చర్య ప్రభావం తప్పకుండా పడగలదని వారు అభిప్రాయపడ్డారు.

సిమెంటు ఉత్పత్తి దారుల సంఘం అధ్యక్షుడు శ్రీ జి.డి. సోమానీ ప్రభుత్వ చర్యపై వ్యాఖ్యానిస్తూ ఏ విధంగా చైనా తప్పించవలసిన పరిస్థితి ప్రభుత్వం లోగడ చేసిన పని వచించదని ఎగుమతులకు కలిగే లాభాలేమీ ఉండవు అతులవల్ల అని కూడా పోగలవని అన్నారు కల్పించవలసిన సౌకర్యాలెన్నో ఉన్నాయని ఆయన అన్నారు

భారత వర్తక సమాఖ్య మాజీ అధ్యక్షుడు ఈ చర్య కేవలం విస్ఫోటనమన్నారు. దేశంలో ధరలు పెరగడం మనముడి పదార్థాలు విదేశాలకు చౌకగా లభించడం దీనివల్ల కలిగే రెండే రెండు ఫలితాలు అని ఆయన అన్నారు.

ఉన్న గుర్తుపనికు అరిచిత్ర కావేకాదని హిందుస్తాన్ చేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ బజ్రంగ్ రాయ్ అన్నారు

ఇండియన్ చేంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు శ్రీ రమణిలాల్ అమిన్ మాత్రం సానుభూతి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తంచేశారు

రూపాయి విలువ తగ్గించడమనే చర్యతో తగ్గించేసి దేశాన్ని అభివృద్ధిలో ముందుకొనిపోయే ఈ చర్య ఎంత మాత్రం దేశానికి లాభదాయకం కాదని అహమదాబాద్ మిల్ యజమాని అసోసియేషన్ శ్రీ బి. బ్రహ్మయ్య అన్నారు

దేశం ఇంకా విదేశాలపై ఆధారపడట తప్పలేదు ఫలితం లేదని పారిశ్రామిక ప్రముఖుడు శ్రీ కమలనయిన బజారీ అన్నారు

పూనా యూనివర్సిటి వైస్‌చాన్సలర్

(మిగతా 8వ పేజీలో)

రూపాయి విలువ తగ్గింపు 'స్వయం సహాయక చర్య'

రిజర్వు బ్యాంకు ప్రతినిధి వివరణ

బొంబాయి, జూన్ 6 (పి.టి.ఐ)

రూపాయి విలువను తగ్గించడం "స్వయం సహాయక చర్య" అని రిజర్వు బ్యాంకు నేడు ప్రకటించింది. "విదేశ సహాయంలో కమిత్తలేకుండా ఈ చర్య గైకొనడం అవసరమైనది" వాస్తవంగా దీనివల్ల విదేశ సహాయంపై ఆధారపడే పరిస్థితికొంతతగ్గుతుందని రిజర్వుబ్యాంకు ప్రతినిధి చెప్పారు.

బ్యాంకుకు ప్రధాన కార్యాలయంవద్ద హడావిడిగా పర్యాటు చేసిన ప్రతినిధి విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆ ప్రతినిధి పైవిధంగా చెప్పారు.

ఎగుమతుల ద్వారా లభించే మొత్తాలు దిగుమతి కార్యక్రమ నిర్వహణ వ్యయానికి సరిపోవడం లేదని ఆయన చెప్పారు. ప్రపంచ మార్కెట్‌లో మన దేశ వస్తువులు మరింత గట్టిగా పోటీకి నిలబడాలంటే ఇతర చర్యలతోపాటు ఇదికూడా అవసరమని ఆయన వివరించారు బంగారం వంటి వాటిని దొంగ రవాణా చేయడం ద్వారా దొంగతనంగా చేస్తున్న సంపాదనలను అరికట్టడానికి కూడా దీనివల్ల వీలు కలుగుతుంది. రూపాయి విలువ తగ్గింపువల్ల జీవన వ్యయం పెరిగేమాట నిజమే అయినప్పటికీ, ఆహారధాన్యాల ధరలు పెరగబోవని ప్రకటించడం ద్వారా దానికికూడా ప్రభుత్వం సహాయక చర్యలు గైకొంటున్నదని ఆయన చెప్పారు.

ఎంతోకాలం నుండి మనం ఎగుమతి చేస్తున్న తేయాకు మొదలైనవి విదేశ మార్కెట్‌కు వస్తువులకు పెద్దగా ఎగుమతి అయి అవకాశం దొరికినప్పుడు ఇప్పటికి ఎగుమతులు కూడా అభివృద్ధి చెందుతాయని ఆయన అన్నారు

ప్రపంచ మార్కెట్‌లో కంటె దేశంలోనే ఎక్కువధర ఉండడంవల్ల ఎగుమతులనుట్టి అసక్తి ఉండదని. ఇప్పుడయితే ఉత్పత్తి దారులకి ఎగుమతి వ్యాపారికి కూడా అధిక అదికంగా ఉంటుందని ఆయన చెప్పారు. అదనంగా 12 వస్తువులపై ఎగుమతి సుంకాలు విధించినా ఎగుమతుల పన్న చేలవు గడువు రద్దుచేసినా లాభం ఉంటుందని ఆయన వివరించారు. ఉదాహరణకు జనపనార ఉత్పత్తుల ఎగుమతిలో 12 లేక 18శాతం వంతు లాభం మిగులు తుందని దిగుమతి అయే వస్తువులతో తయారుచేసే మేలు రకం వస్త్రాల ధర పెరుగుతుందనే సందేహానికి ఆస్కారం లేదని ఆయన అన్నారు.

వస్తు ధర పెరిగినప్పటికి భారత పత్తి మిల్లుల సమాఖ్య వసూలు చేసే లెవీ రేటెంపుకు మీహాయింపడం ద్వారా దానిని చాలా వరకూ పుడ్చుకోవచ్చని ఆయన వివరించారు.

ముడి పదార్థాలు, యంత్రాల ధర పెరుగుతుందనే పారిశ్రామిక వేత్తల ఆందోళనను ప్రస్తావించగా అది కొంత వరకు నిజమే అయినప్పటికీ ఎగుమతుల ఆర్జనల ద్వారా అధిక లాభం లభించడం వల్ల అది కొంత పూడుతుందని రిజర్వు బ్యాంకు ప్రతినిధి చెప్పారు.

పరిశ్రమల బారికి ఆర్థికఇబ్బంది తొలగక పోతే రుణ సౌకర్యాల కల్పనపై ఆంక్షలను సడలిస్తారా అని ప్రశ్నించగా రిజర్వుబ్యాంకు మొండి వైఖరి అవలంబించదని ఆయన చెప్పారు. అంతకు మించి స్పష్టంగా ఆయన ఏమీ చెప్పలేదు

ఏన నగరంలో రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెందీనం

హైదరాబాద్, జూన్ 6 (ఎ.ఎన్.ఐ)

జూన్ 8వ దేశవ్యాప్తంగా కోర్కెల దినం జరపడానికి అఖిలభారత ప్రభుత్వోద్యోగుల సమాఖ్య కార్యవర్గం గత సమావేశంలో నిర్ణయం గైకొన్నది. సమాఖ్య గైకొన్న నిర్ణయాన్ని పురస్కరించుకుని దేశంలోని 40 లక్షల మంది ప్రభుత్వోద్యోగులు ఈ వేలరేన కోర్కెలదినం జరుపు సంకల్పించారు.

ఈ సందర్భంలో ఆయా రాష్ట్రాల రాజధాని నగరాలు జిల్లా ముఖ్య పట్నాలలో ఉద్యోగులు సభలు సమావేశాలు ఊరేగింపులు జరుగుతాయి రాష్ట్ర రాజధాని నగరాలలోని ప్రభుత్వోద్యోగులు తమ కోర్కెలను పేర్కొంటూ ముఖ్యమంత్రులకు మెమొరాండాలను సమర్పిస్తారు. పలాలలోని వారు ఆయా తలాల అధికారులకు సమర్పిస్తారు. రాష్ట్ర రాజధాని నగరంలోని ప్రభుత్వోద్యోగులు సభలను ఊరేగింపులు జరుపుతారు

పంజాబ్, హరియానా రెంటికీ చండిగడ్ రాజధానయ్యే సూచన

న్యూఢిల్లీ, జూన్ 6 (యు.ఎన్ ఐ)

చండిగఢ్ పంజాబ్‌కి చెందాలనే విషయంపై కేంద్రమంత్రి వర్గం చేసుకూడా ఒక నిర్ణయానికి రాలేకపోయిందని పంజాబ్ పరిపాలన కమిషనర్ ఈ విషయంపై అతమితంగా వ్యాఖ్యలు చేయలేదు.

ఈ విషయంపై కేంద్ర నిర్ణయం గైకొనాలని, పంజాబ్ హరియానాలలో పంజాబ్‌కి చండిగఢ్ రాకపోతే అ రాష్ట్రానికి రాజధాని నగర నిర్మాణానికై ఆర్థిక సహాయం చేయాలని కమిషన్ సూచించినట్టు తెలుస్తున్నది.

చండిగఢ్‌ను రెండుగా విభజించి ఒక్కొక్క రాష్ట్రానికి ఒక్కొక్క భాగాన్ని ఇవ్వాలని, రెండురాష్ట్రాలకు అవసరాన్నే రాజధానిగా చేయాలనీ నేటి సమావేశంలో సూచనలువచ్చాయి

పంజాబ్, హరియానా రాయబారులతో చర్చలు జరిపిఅందరికీ అంగీకారయోగ్యమైన రీతిలో దానిని పరిష్కరించే బాధ్యతను శ్రీ సత్యనారాయణ సిన్హాకు అప్పగించారు. కేంద్ర జాబితాలోని అంశాలపై సమష్టి యంత్రాంగాలమధ్య చర్చలు జరిపేసే అవకాశం కూడా కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో నేడుచర్చకువచ్చింది.

చండీగఢ్ విభజన

పంజాబీ సూబాను, హరియానాకూ రెంటికీ చండిగఢ్ నే కొన్ని సంవత్సరాల పాటు రాజధానిగా ఉంచమన్నట్టు తెలుస్తున్నది

మధ్యమార్గ్ అనే రోడ్డును ఇరు రాష్ట్రాల రాజధానుల మధ్య పరిహద్దుగానిర్ణయిస్తారు.

పంజాబ్ యూనివర్సిటీ కేంద్రఅజమాయిషీలో ఉంటుంది.

ఈ ప్రతిపాదనకు ఇరు రాష్ట్రాధ్యక్షులూ అంగీకరించినట్టు తెలుస్తున్నది, దానిని కేంద్ర మంత్రివర్గం పరిశీలిస్తున్నది.

ఇది ఇలా ఉండగా కమిషన్‌లోని సభ్యుడు శ్రీ ఎస్. దత్తి విశ్వాసి ప్రాయం ప్రకటించినట్టు తెలుస్తున్నది.

కౌన్సిల్ ఎన్నికలకు కాంగ్రెస్ అభ్యర్థులపై నేలు పరిశీలన

సుబ్బారెడ్డి, బ్రహ్మానందరెడ్డి మధ్య విభేదాలవల్ల సమావేశం వాయిదాపడే సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం రేపు ముఖ్యమంత్రి నివాసభవనంలో సమావేశం కానున్నది ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి మధ్య సంబంధాలు బాగా దెబ్బతినిపోయాయనే వార్తలు ప్రచారమైన తరుణంలో ఈ సమావేశం జరుగుతుంది

అసెంబ్లీ నియోజక వర్గాలనుండి కౌన్సిల్‌కు జరుగనున్న ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయించడానికి ఈ సమావేశం జరుగుతున్నది. అయితే ప్రస్తుత సూచనలమేరకు ఈ సమావేశం ఎట్టి నిర్ణయం గైకొనకుండానే వాయిదా పడేట్టు కనిపిస్తున్నది రెండేళ్ళకు ఒకసారి ఈ ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుతం ఖాళీ అవుతున్న 11 స్థానాలలో ఎనిమిది స్థానాలకు కాంగ్రెస్ పోటీ చేయవచ్చని తెలుస్తున్నది

అభ్యర్థుల నిర్ణయానికి ఈ సమావేశం జరుగుతున్నట్టు ఎ పి. సి. సి తన పత్రికా ప్రకటనలో పేర్కొన్నప్పటికి సభ్యులకు జారీ చేసినసర్క్యులర్ లో చర్చనీయాంశ మేమీ లేదు.

నేటి సమావేశానికి శ్రీ సంజీవరెడ్డి హాజరుకాకపోవడంగమనార్హమైన అంశంగా తన్నిన సంవత్సరాలలో ఆయన లేకుండా ముఖ్యమైన సమావేశమేదీ జరగలేదు.

ఇప్పుడయితే ఆ కమిటీలో ఇరు వర్గాలకూ సమానమైన బలం ఉన్నది

ఏ పదవులలో అభ్యర్థులను నిర్ణయించాలనే విషయాన్ని గురించి నేటి సమావేశం చర్చిస్తుందనీ, అందరికీ ఆమోదయోగ్యమయే అవకాశం ఉంటే అభ్యర్థుని నిర్ణయించడం జరుగుతుందని పి. సి. సి. వర్గాల వారు అన్నారు. అయితే శ్రీ బ్రహ్మానందరెడ్డికి, శ్రీ ఎ పి సుబ్బారెడ్డికి మధ్య తీవ్రమైన విభేదాలు ఉన్న కారణంగా ఏకాభిప్రాయం కుదిరే అవకాశాలు మాత్రం చెప్పగాలేవు

ప్రతిపక్ష విలేకరులు నేటి ఉదయం ముఖ్యమంత్రిని కలుసుకున్నప్పుడు ఈ విభేదాలనుగురించి ప్రస్తావించగాఆయన ఏమీ ఖండించలేదు. అంతేకాక మంత్రి వర్గంలోని తమ తోటివారు కొంతకాలం శిక్షణతో మాట్లాడగా వర్గాలవారిని ఆశిస్తానని ఆయన చెప్పారు.

మంత్రివర్గంలో మార్పులు చేయదలచిన్నట్టు అయిన ఏమీ చెప్పలేదు అయితే ఏ దేవా మార్పు చేయడానికి పార

పంచాంగం

మంగళవారం- జూన్ 7

స్వస్తిశ్రీ లాంధ్రమాన విరోధి నామసంవత్సర జ్యేష్ఠ కృష్ణ చవితి మధ్యాహ్నం గం 3-02 నిం॥ వరకు తదుపరి పంచమి ఉత్తరాషాఢ మధ్యాహ్నం గం 1-28 నిం॥ వరకు తర్వాత శ్రవణం వర్జ్యం పాయంకాలం గం 5-52 నిం॥ మండి గం 7-37 నిం॥ వరకు.

ఉదయ మధ్యాహ్న సమయములు పరోక్షత్వయత్నములకుమా, శుభము కాదు కిర్రాదారంగ సంబంధ విషయములు, గృహప్రవేశయందు మార్పులు స్వీకృత్యులేవన్, ప్రయాణములు ఉద్యోగ ప్రయత్నములు మానుకొనుటయే మంచిది.

సాయంకాలము ప్రయాణములూ వ్యాపార సంబంధ విషయములకూ బహిరంగ సభలకూ మాత్రమే అనుకూలము స్వీకృత్యులేవన్. వ్యాపారపు ఒప్పందములుమానుకొనుటయే మంచిది

వ్యాపారంగం:- బంగారము ప్రతి జవహర్, స్టాకులు, షేర్లు ధరతగ్గును కొండి మూలెలు మూలెగింజలు, యథాతథముగా నుండును.

ఆంధ్రభూమి

మంగళవారం 7, జూన్ 66

మన ఆర్థిక పాలసీలను నిర్ణయిస్తున్నదెవరు?

కేంద్ర ప్రభుత్వం అకస్మాత్తుగా పిల్లిమొగ్గవేసింది. ఏమైనా సరే, రూపాయి విలువను (అంతర్జాతీయ మార్కెటులో) తగ్గించే ప్రసక్తి లేదని మొన్నటివరకూ ఖచ్చితంగా హామీయిచ్చిన ఆర్థిక మంత్రీ, ప్లానింగుమంత్రీ చివరకు ఏవో అదృశ్య శక్తులకు, ఒత్తిడులకు, లేదా యథార్థపరిస్థితులకు (వారి అంచనాప్రకారం) లొంగిపోయారు. రూపాయి విలువ తగ్గిస్తే తప్ప గత్యంతరం లేదని అనుకున్నారు.

కేంద్ర మంత్రివర్గంలో మొట్టమొదట ఆ నిర్ణయానికి వచ్చినది ఎవరు? వచ్చిన తరవాత తక్కినవారికి నచ్చచెప్పినది ఎవరు? అంతఃపురరహస్యం క్రమక్రమంగా కాని తెలియదు. అశోక మెహతాకూ, శచీంద్రచౌదరికీ కూలా విషయాలలో ఏకీభావం లేదనేది రహస్యం కాదు మెహతా ప్రయత్నాలకు చౌదరి అడుగడుగునా అడ్డుతగులుతున్న విషయం స్పష్టంగా రహస్యం కాదు. స్థూలంగా ఆర్థిక వ్యవహారాలకు బాధ్యత వహించి, ఎటువంటి పాలసీ మార్పులు అవసరమో తక్కిన సహచరులకు సూచించవలసింది ఆయిద్దరే. అంతిమ నిర్ణయం ప్రధానిది కావచ్చు. అతే— ఆర్థిక వ్యవహారాలపై ఆమె ప్రత్యేక అధ్యయనం చేశారనీ గాఢమైన నైపుణ్యాన్ని సముపార్జించుకున్నారనీ ఎవరూ అనలేరు. ఆమెకు గాని, తక్కిన సహచరులకు గాని రాజకీయానుభవమొక్కటే ఆధారం. ప్లానింగు, ఆర్థిక శాఖలలోని నిపుణుల సలహాలను తీసుకుని సమస్యలను పరిశీలిస్తారు.

ఆదివారం రాత్రి మంత్రివర్గం సమావేశమైంది. సమస్యను బహుశాకూలంకషంగా పరిశీలించి తర్జనభర్జన చేసి ఉంటారు శచీంద్రచౌదరి బలమైన వాదన అందరికీ నచ్చి ఉండాలి చివరకు బ్రహ్మాండమైన నిర్ణయం తీసుకున్నారు. ఒక్కసారిగా అన్ని వర్గాలూ అదిరిపోయాయి. ఆర్థిక విషయాలలో పండిపోయిన అనుభవజ్ఞులైన వర్తక వాణిజ్య వర్గాలు. పారిశ్రామిక యజమానులు, స్టాక్ ఎక్స్‌చేంజి సూత్రధారులు— వారంతా లోలోపల వంతోపిస్తున్నా, ఆ వెనువెంటనే కొన్ని అనుమానాలను తెచ్చుకుంటున్నారు. రూపాయి విలువ తగ్గిస్తే తమకు లాభం కలుగుతుందని తెలుసు; కాని, మళ్లీ ఏదో అనుమానం ఆచరణలో ఎట్లా పరిణమిస్తుంది?— అని అంచనా వేసుకుంటున్నారు.

ముందుగా కేంద్ర ప్రభుత్వం సంగతి పరిశీలిద్దాము. రూపాయి విలువను తగ్గించేటంత తీవ్ర చర్య ఎందుకు తీసుకోవలసి వచ్చింది?

ఎన్ని ప్రగల్భాలు పల్కినా గత్యంతరం లేకపోయింది; పదిహేను సంవత్సరాల అవకతవకపాలనింగు చివరకు దేశ ఆర్థికస్థితిని ఊబిలోకి యీడ్చింది. అంతర్జాతీయంగా మనరూపాయివిలువ ఏనాడో పడిపోయింది. ధరల పోటీకి తట్టుకోలేనందువల్ల ఎగుమతులను పెంచలేకపోతున్నాము. తత్ఫలితంగా విదేశ మారక ద్రవ్యపు నిల్వలు దాదాపు హరించిపోయాయి. యథార్థాన్ని గ్రహించి రూపాయి విలువను అధికారికంగా తగ్గిస్తేతప్ప అమెరికా ప్రభుత్వం, ప్రపంచ బ్యాంకు సహాయం చేసే ఉద్దేశాన్ని దాదాపు విరమించుకున్నాయి. వాళ్ల ఒత్తిడికి తట్టుకోలేక చివరకు రూపాయిని చవకగా విక్రయించడానికి అంగీకరించవలసి వచ్చింది

ఫలితాయి ఎట్లాఉంటాయి? ప్రస్తుతం చెప్పలేము ప్రభుత్వం గనక దేశంలోని గుత్తబడ్డారాన్ని వెలికి తీయగలిగితే, అధిక ధరలనూ, బ్లాక్ మార్కెటునూ, పన్నులనూ ఎగవేతనూ అరికట్టగల్గితే, యీ స్థితి వచ్చేదికాదు. ప్రభుత్వం కన్న తామే బలవత్తరమైనవని వర్తక వాణిజ్య సంఘాలు నిరూపించాయి. అందువల్ల అధిక లాభాలు ఆర్జించడానికి అవకాశమిస్తే సహకరిస్తాయేమోనని ప్రభుత్వం అడియాస

అధిక లాభాలు ఖాయమేగాని ఎగుమతులు పెరగవు; ధరలు తగ్గవు. పైగా విపరీతంగా పెరుగుతాయి ఇంట గెలవలేని ప్రభుత్వం బయట గెలుస్తుందా?

శచీంద్రచౌదరి ఎన్ని చెప్పినప్పటికీ, దేశంలో ధరలు యింకా పెరుగుతాయి ఎగుమతులు వృద్ధి చెందడమనేది అనుమానాస్పదం. ఏ కొంచెమో పెరిగినా ప్రయోజనం మాత్రం ప్రభుత్వానికి దక్కదు ప్రజలకు అంతకంటె దక్కదు దేశంలోని ధనిక వర్గాలకు యిదొక బంగారు అవకాశం పైగా స్వదేశంలోని సాంఘిక వ్యతిరేక వర్గాలను అదుపులో పెట్టలేక, అమెరికన్ ఒత్తిడికీ ప్రపంచ బ్యాంకు సలహాలకూ లొంగిపోవడం మరింత విచారకరం.

కేంద్ర ఆర్థికమంత్రి అతిగడుసుగా సంపన్న వర్గాల ప్రయోజనాలను తీర్చే పాలసీలను అనుసరిస్తున్నారు. ధరల పెరుగుదలవల్ల ద్రవ్యోల్బణం ఎక్కువవుతుంది. నికరాదాయాలవారు యింకా సలిగిపోతారు. సోషలిజమ్ మంత్రాలు వల్లిస్తూనే బ్యాపిటలిస్టులను బలపరచే పాలసీలను అనుసరించడం పాలకవర్గం ప్రత్యేకత! దేశం ఎక్కడికి పోతున్నది?

పదిహేను సంవత్సరాల ప్రణాళికా విధానం

ఒక దశాబ్దమో అంతకు మించో వివరింతంగా పెట్టబడి పెట్టే కార్యక్రమం కొనసాగించబడిన తదుపరి ఈనాడు భారత ప్రజానీకం ద్వితీయ ప్రపంచ యుద్ధానికి ముందుకంటే ఎక్కువ ఆకలి గోడవున్నట్లుగా కనిపిస్తున్నది దీనిపై రకరకాల వ్యాఖ్యలకువారు జరిపిన పరిశీలన ద్వారా మనకు తెలుస్తున్న విషయమేమంటే 1987-88 సంవత్సరంతో పాటు ముందున్న ఆరేడు తలసరి ధాన్యాదుల వినిమయం సర్వసాధారణంగా రోజుకొక్కటికి 14 బొమ్మలు పెరిగి వున్నది సంవత్సర సరాసరి 14 2 బొమ్మలు వున్నవి అలాగాక 1964-65 తో అతమయ్యే 7 సంవత్సరాల కాలాన్ని పైదానితో పోల్చిచూచినప్పుడు అది అదురుగా మాత్రమే 14 బొమ్మలను అధిగమించగలిగింది ఆ కాలంలో సాంవత్సరిక సరాసరి 18 9 బొ మాత్రమే.

యుద్ధానంతర్వం ఏడేండ్ల పాటు నికర ఆహారధాన్యాల దిగుమతి మొత్తం 95 00 000 టన్నులు ఈ సంవత్సరానికి 14 లక్షల టన్నులు 1964-65 తో అంతమయ్యే ఏడు సంవత్సరాల కాలమందంతటా ఆహార ధాన్యాల దిగుమతి స్థిరంగా కొట్టు 44 లక్షల టన్నులు లేక ఏటా దిగుమతి 49లక్షల టన్నులు.

ఈ ధాన్యాల సరఫరా తగ్గుదల బాధాకరంగా వున్నది అది ఈ సరఫరాలు ఇతర ఆహార పదార్థాలు వాడుకోలేని తక్కువ ఆదాయం గల ప్రజల పాలి కాహార ప్రమాణాలకు తక్కువగా వున్నదని తెలియజేస్తున్నది పైన్యాలలేవనకంటే తుదకు తెలుగు లేవనకంటే తక్కువ స్థాయిలో వున్నవి

పత్రికా సినిమాయానికి సంబంధించినగాథ కూడ ఇందుకు భిన్నంగాలేదు. ముతకగావున్ని అబట్ట తలసరి పంపకంకూడా 1965లో 14 7మీటర్లకువచ్చి. 1969లో 18.4 మీటర్లకు తగ్గిపోయింది. తరువాత అది 1968లో 14 68 మీటర్లనాడుకున్నది మూల సంవత్సరం కంటే 1964లో మరికొంత అభివృద్ధిని పొందుకుని అది 15 11 మీటర్లకువెరుకున్నది.

గత పదకొండు సంవత్సరాలనుంచి 2 1/2 రెట్లకు మించి పెరిగిన కృత్రిమ సిల్కు వస్త్రాలతో. 5 రెట్లు పెరిగిన మోటారుకార్లతో, 36 రెట్లు పెరిగిన రెఫ్రిజిరేటర్లతో పోల్చిచూచినప్పుడు ఈ ఉత్పత్తి పూర్తిలిస్సగాలున్నది. అదే కాలంలో ఉత్పాదకవస్తువులు

వాటిలోనుంచి 8 రెట్లవరకు, మధ్యస్థ వినిమయవస్తువులు 16 రెట్ల వరకు మనం అభివృద్ధిని సాధించగలిగాము. సర్వసాధారణంగా వాడబడే వివిధవస్తువులయొక్క ఉత్పత్తికి సంబంధించిన అభివృద్ధి, జనాభా పెరుగుదల స్థాయికంటే, తత్సంబంధమైన అంశాలు మందగమనాన్ని సూచిస్తున్నాయి. జనాభా 25 శాతం పెరిగితే నూలు బట్టలు 28 శాతం ఆహార ధాన్యాలు 30 శాతం అగ్గిపెట్టెలు 40 శాతం పెరుగుదలను సూచిస్తున్నాయి.

నిరంతరంగా పెరుగుతున్న ప్రజల జీవన ప్రమాణమే ఆర్థికాభివృద్ధి అని మనం అనుకున్నట్లయితే ఈ విషయాల ఆధారంతో మనది అభివృద్ధి చెందుతున్న ఆర్థిక విధానమని ఋజువుచేయ ప్రయత్నించడానికి చాలా కష్టపడి వాదించవలసి వస్తుంది. గత దశాబ్దంలో సంవత్సరానికి సరాసరి 4.6 శాతం చొప్పున భారత జాతీయ ఆదాయం పెరిగినట్లు లెక్కలు చూపుతున్నాయి. అదే సమయంలో తలసరి ఆదాయంలోని అభివృద్ధి 1 8 శాతం వున్నది. ధాన్యంగాని వెన్నగాని రసాయనిక పదార్థాలుగాని లేక యంత్రాలుగాని. ఉత్పత్తిచేయబడిన దిమరేదో నప్పటికీ గణాంకకుని దృష్టిలో జాతీయోత్పత్తి జత పర్చబడటం జరుగుతున్నది.

సామాన్య మానవునికి జాతీయ ఆదాయంలోని అభివృద్ధి, వాస్తవ మని పించడంకంటె ఒక అందెలగారడి అయిందనిచెప్పవలసివుంది. అంతర్నిర్మిత ఉత్పత్తి అవసరమైనదానియొక్క సత్వరోత్పత్తిగాని పారిశ్రామిక నిర్మాణాలను ప్రభావితమైన ప్రాజెక్టులను, మందగొడి ఉత్పత్తి శక్తులను. పట్టణాలలో నిర్మితమౌతున్న ప్రధాన నిర్మాణాలను. సత్వర పారిశ్రామికాభివృద్ధి సాధించినా ఆ వినూత్న సంవత్సర ప్రజా సమూహాల వినిమయ అవసరాలవంటి ఈ అభివృద్ధి ప్రతిబింబిం చేస్తున్నది.

ప్రదర్శనాలు. దిగుమతి లైసెన్సుల విపరీత విలువలు. ప్రధాన వస్తువుల కొటాయి పుల-రహణాల మీది నియంత్రణలు; ప్రభుత్వరంగ అపాధారణ గుణాభివృద్ధి. సమాజంలో ఒక చిన్న భాగమైన ఉన్నతాదాయవర్గాలకు సాంవత్సరికజాతీయాదాయాభివృద్ధిలో హెచ్చు భాగాన్ని సమకూరుస్తున్నది అందులో అత్యధిక భాగాన్ని పెరుగుతున్న ప్రజానీకం గుర్తుంచుకోవలసివుంది. జాతీయోత్పత్తి పెరుగుదల సూచిక, విలాస వస్తూత్పత్తిలో కనబడుతూన్న విపరీతమైన అభివృద్ధులు. ప్రధానావసరాలైన ఆహార వస్తూత్పత్తి వస్తువుల తలసరి ఉత్పత్తి వినిమయాదులలో, పేర్కొనిన స్థితిత్వంపై పైరుగుదల చాలవరకు వివరిస్తున్నది.

ఒక దశాబ్దంలో జాతీయాదాయం 46 శాతం పెరిగినప్పటికీ. న్యాయంగా పెరుగవలసినదానికంటే. చాలా తక్కువగా పెరిగిందని చెప్పవలసి వస్తున్నది ప్రథమ ప్రణాళికనుండి తృతీయ ప్రణాళికకు పెట్టుబడులు రు. 3760 కోట్ల నుండి రు. 12400 కోట్లకు పెరిగినవి. ఒకటేపాలి మూడు రెట్లుగా 1966 మార్చి 31వ తేదీలో మూడవ ప్రణాళిక అతమైంది. గత 16 సం॥ల ప్రణాళికా ఫలితాలపై జరిపిన ఒక పరిశోధన యిది. ఈరచయిత ఒక ప్రఖ్యాత ఆర్థిక శాస్త్రవేత్త, మహారాష్ట్ర ఛాంబర్ ఆఫ్ కామర్సు వారు ఆధ్వర్యాన నిర్వహించబడిన వాల్‌చంద్ హీరాచంద్ సంస్మరణోపన్యాసంఆధారంగా ఈవ్యాసం తయారు చేయబడింది వ్రకించిన ఆర్థిక విధాన యథాసిద్ధికి పర్యవేక్షణకు ప్రత్యామ్నాయమైన ఆలోచనలు ఇందులో సూచించబడినవి.

ప్రొఫెసర్ బి. ఆర్. షినాయ్

అంతకంటే తక్కువలోపో వున్నవి. జాతీయోత్పత్తి యొక్క తక్కువ పెరుగుదల ఆశాభంగకరమైనది అది చాలా తక్కువ ఫలితాన్నిచ్చే పరిశ్రమల కంటే ఎక్కువ ఫలితాన్నిచ్చే. వ్యవసాయాన్ని ప్రజల వినిమయావసరాలను విస్మరించడాన్ని తెలియజేస్తున్నది

ఇండియాలోని విధాన నిర్దేశకులు- అనేక అభివృద్ధి చెందని దేశాలలోని తమ మిత్రుల మాదిరిగానే-ప్రాథమిక పరిశ్రమలను తప్పుడుగా గుర్తించడమే వారు చేస్తున్న ఒక బ్రహ్మాండమైనతప్పు వాస్తవానికి ప్రాథమిక పరిశ్రమలు ఏమంటే పెరుగుదుత్పత్తిని ప్రతిఫలంగా యిచ్చేవి. ప్రస్తుత వేతన పద్ధతులలో అత్యధిక పుద్యోగాన్ని కల్పించేవి అన్ని దేశాలలో అన్ని కాలాలలో ఒకేవిధంగా వుండవు అంతేకాక అని ప్రభుత్వం నడిపేందుకు మాత్రమే వుద్దేశించబడివుండవు అమెరికాలో, వ్యవసాయం నుంచి వినిమయవస్తువుల ఉత్పత్తి పరిశ్రమలకు. ఆ తదుపరి భారీ పరిశ్రమలకు. ప్రాథమిక పరిశ్రమ పరిమార్పు చెందుతూ వచ్చాయి. ప్రస్తుతానికి ఇజ్రాయిల్‌లో నిమ్మ, వజ్రాలను పానలబట్టడం ప్రాథమిక పరిశ్రమలలో భాగాలుగా పెరిగిందన్నమాట. మొదటి ప్రణాళికా పెట్టుబడులకంటే 4వ ప్రణాళికా పెట్టుబడులు 6 రెట్లు హెచ్చుగా వుండవచ్చు.

అదనపు పెట్టుబడులవల్ల ఒక సంవత్సరంలో వ్యవసాయంలో జరిగిన వుత్పత్తి పెట్టుబడిలో 2/3 వంతులకు సమానం పరిశ్రోత్పత్తి పెట్టుబడిలో శేష వంతుకు సమానం ఇను ముఖ్యమైన ఉత్పత్తులు ఇతర ఉత్పాదక వస్తువులు అంతర్నిర్మిత పరిశ్రమలు అనబడు వానిలోని వుత్పత్తులు పెట్టుబడిలో 5వ భాగమౌవు న్నాయి. గత పదేండ్లబట్టి వారి జాతీయాదాయం పరవళ్ళు త్రొక్కుతూ పెరుగుతున్నది ఇజ్రేల్‌లోని పారిశ్రామికీకరణపురోగమనానికి అడుగుజాడ అనవచ్చు ఆదాయాలు పొదుపులూ పెరుగుతూ వుండే పరిశ్రమలూ పెరిగాయి ఒక దశాబ్దానికి తక్కువకాలంలో, అప్పటి నుండే ఇజ్రేల్ పారిశ్రామికోత్పత్తులు కట్టంపైనవి

వాస్తవమైన పోపలిస్టు పురోభివృద్ధిని సారించే విషయంలో మనకు శ్రద్ధవున్నట్లయితే సామాన్య మానవుని జీవన ప్రమాణాన్ని పెంపొందించడంలో శ్రద్ధవున్నట్లయితే ప్రణాళికనే పొరపాటు పేరునగత 16సం॥లబట్టిఆర్థికంగా జోస్యం కలిగి చుకడుటుడే విధానాలను త్రోసి రాజవాలి పేర్చా విపణి విధానంపై మనం నిరంతరం ఆధారపడాలి పాధన సంపత్తుల కేటాయింపుకొరకు ఉత్పత్తి తరహాకొరకు. స్వేచ్ఛాధరల విధానంపై ఆధారపడాలి. ఆర్థిక సామాజిక మొత్తం అభివృద్ధి ఆధారపడిన జాతీయ ఆదాయాన్ని అధికతరం చేయడానికి. దీనితో సమానమైన శక్తివంతమైన సాధనం మరొకటిలేదు

ఈ ప్రాథమిక సంస్కరణ చేయబడినప్పుడు గత దశాబ్దంలో జరిగిన 18 శాతం చాలిచాలని అభివృద్ధి స్థానంలో ఒకసంవత్సరానికి లేక అంతకంటే హెచ్చు కాలానికి 8 నుండి 10 శాతంవరకు తలసరి ఆదాయాభివృద్ధిని చాలాకాలంవరకు సాధించవచ్చు ఈ ప్రాథమిక సంస్కరణ లేకుండామనల్ని ఎదుర్కొంటున్న బహువిధ ఆర్థికసమస్యలనుండి తప్పించుకోవడానికి కుదిరేలేదు. అర్థవంతమైన చెడుదుడుగా కొన్నివిజయాలను సాధించి చివరకు సాధించవచ్చుగాని సాధిక రాజకీయ అస్థిరత్వాలతో కూడుకొని పెనవేసుకుపోవున్న ప్రమాదాలవల్ల ఆర్థిక సమస్యలే సారుగుడుగ్గ జారిపడి పోవచ్చు

ఉత్పత్తిని నిరోధించి దాని పెంపుదలను ఆటంక పరిచే శాసన పరిపాలనా విధానాలు, వాటితో పాటు దిగుమతి నిరోధాలు మార్పిడి నియంత్రణలు సడలింపబడాలి. లేక రద్దు చేయబడాలి

వ్యవసాయానికి ప్రాథమిక వినిమయ వస్తు పరిశ్రమలకు ఋణాలు పెట్టుబడులు లభించే అవకాశాలను హెచ్చుగా కల్పించడానికి ప్రభుత్వరంగంలో పెట్టబడే పెట్టుబడులను చాలవరకు తగ్గించాలి. చక్కని వ్యాపార సూత్రాల మీద మక్షభంగా నిర్వహింపబడి ప్రసుత ప్రభుత్వ పరిశ్రమలను జాతీయ కరణా రహితం చేయాలి. జాతీయ కరణా రహితత్వానికి బదులుగా ఈ పరిశ్రమల వాటాలను విపణి విధిలో అమ్మకానికి పెట్టాలి.

పార్టీ ఐక్యతను భగ్నం చేయదలచినవారు పతనం కాకతప్పదు.

కాంగ్రెస్ వాదులకు ముఖ్యమంత్రి హెచ్చరిక

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

దేవరకొండ, జూన్ 6

కాంగ్రెస్ వాదులలోని స్వార్థపరులు తమ స్వార్థపూరిత ప్రయోజనాలకోసం రాష్ట్రంలో ఐక్యతను భగ్నం చేయడానికి యత్నించినట్లయితే చివరకు వారే పతనం కాగలరని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నిన్న ఇక్కడ బహిరంగ సభలో హెచ్చరించారు

పది ఏమైనాసరే. వ్యక్తులకోసమని రాష్ట్ర ప్రయోజనాలను ఉపేక్షించజాలమని చెబుతూ, అట్టి వారికి వచ్చే ఎన్నికలలో వోట్లు ఇవ్వవద్దని ముఖ్యమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సభకు పబ్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ టి. వి. రాఘవులు అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య నల్లగొండ జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ పి. పురుషోత్తమరెడ్డి, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్. శంకరరావు సభలో ప్రసంగించారు.

శ్రీ కొండయ్య తమ ప్రసంగంలో కాంగ్రెస్ వాదులలో పదవీ తృష్ణను విమర్శిస్తూ, ప్రజలపట్ల తమ బాధ్యతలను గుర్తుంచుకోవలసిన దిగా కాంగ్రెస్ వాదులకు విజ్ఞప్తి చేశారు

శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో, ఎన్నికలనేవి ఒక సాధనం మాత్రమేనని. అని పరమార్థంకానవి అన్నారు ప్రజల స్థితిగతులను మెరుగుపరచడం మొత్తం దేశం అభివృద్ధి చెందేవిధంగా పాటుపడడం రాజకీయ పార్టీల లక్ష్యం కావాలి ఈ లక్ష్యం వైపు పురోగమిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్. సామాన్య ప్రజానీకంతో కాంగ్రెసుకు సన్నిహిత సంబంధం ఉన్నది అని ముఖ్యమంత్రి చెప్పారు. అతే ప్రజాస్వామిక వ్యతిరేక శక్తుల విషయంలో జాగరూకతతో మెలగుతూ అట్టి వారు బలపడకుండా చూడాలని మంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో అనావృష్టి పరిస్థితులను ముఖ్యమంత్రి ప్రస్తావించి పరిస్థితి ఉపద్రవం తగ్గించడానికి అవసరమైన సకల చర్యలను గైకొన్నారని వివరించారు. సహాయక చర్యలు, ఆహార ధాన్యాల పంపిణీకి ప్రభుత్వం చేసిన ఏర్పాటును ఆయన వివరించారు.

దేవరకొండ తాలూకా రైతుల ఇబ్బందులను ప్రభుత్వం సానుభూతితో పరిశీలించగలదని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

దేశంలో దారిద్ర్యమే కమ్యూనిస్టుల పలుకుబడికి కారణమనీ దారిద్ర్య నిర్మూలనతోపాటు కమ్యూనిస్టులపలుకుబడి హరించిపోగలదని శ్రీ పురుషోత్తమరెడ్డి తమప్రసంగంలో చెప్పారు

శ్రీ శంకరరావు తమ ప్రసంగంలో, కమ్యూనిస్టులుగూండా చర్యలకు దిగుకున్నారని అన్నారు.

తాలూకా రైతుల సమస్యలను వివరిస్తూ, తగినసహాయం చేయవలసిందిగా సమితి అధ్యక్షుడు శ్రీ జి నారాయణరెడ్డి కోరారు.

కళ్లెపల్లిలో "అల్లూరి సీతారామరాజు" నాటక ప్రదర్శనం

కరీంనగర్, జూన్ 7

కరీంనగర్ పంచాయతి సమితి ఉద్యోగులు సమితి కార్యాలయం భవన నిర్మాణానికి ఆర్థికంగా తోడ్పడడానికై గత నెల 26న కళ్లెపల్లి గ్రామంలో అల్లూరి సీతారామరాజు తెలుగు నాటకాన్ని ప్రదర్శించారు. నాటక ప్రదర్శనం టిక్కెట్లు అమ్మకం ద్వారా సమితి భవన నిధికి 15 వందల రూపాయలు వసూలైనవి ఈ సందర్భంలో ఏర్పాటైన బహిరంగ సభకు సమితి అధ్యక్షుడు శ్రీ ఇ. గోపాలరావు అధ్యక్షత వహించారు. సభలో జిల్లా పౌరసంబంధాల అధికారి ప్రసంగించారు. స్థానిక బి.డి.వో శ్రీ లక్ష్మణ్ రావు వందన సమర్పణ చేశారు. ఉపన్యాసాల అనంతరం సభలో వెహ్రూ స్మారకనిధికి (టిక్కెట్లు అమ్మకం ద్వారా) 90రూపాయల విరాళాలను వేశారెంచారు.

నగర రజక సేవాసంఘ వార్షికోత్సవం

హైదరాబాద్, జూన్ 6

గత నెల 29వ తేదీన చిలుకలగూడలో శ్రీ సర్వేష్ అధ్యక్షత రజక సేవా సంఘ తృతీయ వార్షికోత్సవం జరిగినది పురపాలక సభ్యుడు శ్రీ యం ఎ బషీరు సభను ప్రారంభించారు. సభకు జంటనగరాల నుండి దాదాపు 600 ప్రతినిధులు విచ్చేసారు శ్రీ బషీరు సభను ప్రారంభిస్తూ చిత్తశాంతివిద్ద నిర్మించిన ముస్సిపల్ రోజిభావాకు అతి త్వరలో నీరు సరఫరా అయేలా చేస్తారని సభ్యులకు హామీ ఇచ్చారు అధ్యక్షోపన్యాసంలో శ్రీ ఎ సర్వేష్ పురపాలక సభ్యులు యాకుత్‌పుర జేగంపేట తదితర నియోజకవర్గాల్లో దోభీఘాటాల నిర్మాణానికై ముస్సిపల్ కౌన్సిల్లో బడ్జెట్ ను ఆమోదింపజేయడంలోగల చిక్కులకు వివరించారు శ్రీ యం. రామయ్య (సమితి అధ్యక్షులు) సభ్యులందరూ కట్టుగా పని చేయాలని కోరారు. శ్రీ డి. భాస్కరు (సహకార కార్యదర్శి) రజకులకు అవసరమైన సోడానిలి బ్లీచింగ్ పౌడర్ తదితర వస్తువులు సరసమైన ధరలకు అందజేయడానికి రజక వినియోగదారుల సంఘాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు

పి నరసింహులు ఆర్. శ్రీరాములు ఆర్ స్వామి పి. పెంటయ్య డి. పాండురంగారావు పి. శేషయ్య (సంయుక్త కార్యదర్శి) పి. యిస్తారి యి కా తదితర నాయకులు ప్రసంగించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ కట్టూరి రామస్వామి నివేదిక సమర్పించారు

కార్యనిర్వాహక పరిషత్ కు ఈక్రింది వారు ఎన్నికయారు.

ఎ. సర్వేష్ అధ్యక్షులు పి యిస్తారి ఎ. పెంటయ్య ఉపాధ్యక్షులు కట్టూరి రామస్వామి ప్రధాన కార్యదర్శి పి సత్యనారాయణ సంయుక్త కార్యదర్శి డి భాస్కర్ ప్రచార కార్యదర్శి పి. పెంటయ్య కోశాధికారి.

కొత్తపద్ధతిలో ఎరువుల తయారీ

లండన్ జూన్ 6

ఎరువుల ఉత్పత్తికి ఉపయోగపడే సరికొత్త పద్ధతిని ఫిషన్స్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ రూపొందించింది ఇటిపద్ధతి ఇంతవరకూ మరేదేశంలోనూ రూపొందిన దిగా లేదు. త్వరలో విదేశాలకు దీనిని అందజేస్తారు

ఈ పద్ధతిలో తయారుచేసిన ఎరువు పేరు ఫిషన్స్ సైన్ 62 ఇతరులకు మైన ఎరువు ఇదివరకెన్నడూ తయారయి ఉండలేదు. దుమ్మూ ధూళి వంటివేమీ లేకుండా శుభ్రంగాఉంటుంది ఒకసంవత్సరంపాటు నిలవఉంచినా గడ్డకట్టిపోదు.

దీనిని తయారుచేయడంలో అనుసరించిన రసాయనమిది - ముడివస్తువులను బాగా ఎండబెట్టి తేమలేకుండాచేశారు- ఫలితంగా చాలా గట్టిగాఉండే ఎరువు తయారవుతుంది ఇందులో నూటికి 10 వంతులు నైట్రోజన్, 10 వంతులు పాస్పేట్ 10 వంతులు పొటాష్ ఉంటవి.

ఆటోమేటిక్ కంట్రోల్ పరికరాలపై లండన్‌లో నిపుణుల సమావేశం

లండన్ జూన్ 6

లండన్‌లో జూన్ 20 నుంచి 25 వరకూ జరుగనున్న ఆటోమాటిక్ కంట్రోల్ పరికరాల నిపుణుల అంతర్జాతీయ సమావేశం మూడవ కాంగ్రెస్‌లో జపాన్, ఇండియా, అమెరికా తదితర 35 దేశాల నుంచి 2 000 మంది శాస్త్రవేత్తలు పాల్గొంటారు. అంతర్జాతీయ పరిశోధనలకు సంబంధించిన విషయాలు భూగర్భశాస్త్రాలు మార్గాల కంట్రోల్ పద్ధతివంటి అనేక అంశాలను ఈసారి వేశంలో చర్చిస్తారు.

బోధన్ మార్కెటింగ్ కమిటీ ఎన్నికల ఫలితాలు నిలుపుదల

హైకోర్టు ఉత్తర్వు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూన్ 6

ఇటీవల జరిగిన బోధన్ సహకార మార్కెటింగ్ కమిటి ఎన్నికలు లోపభూయిష్టంగావున్న కారణాన వాటి ఫలితాలను ప్రకటించకుండా నిలుపుదల చేయాలని ఆదేశిస్తూ రాష్ట్రహైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది సొసైటీ అధ్యక్ష పదవికి పోటీచేసిన ఒక అభ్యర్థి శ్రీ రేణుకాదాస్ రావు (యడ్పల్లి) హైకోర్టు మండి పై స్టే ఉత్తర్వులు విమకొని వచ్చారు. నిక్షేపేసిన బ్యాలెట్ పెట్టెలను బోధన్‌లోని స్టేట్ బ్యాంకులోనూ అధీనంలో వుంచారు.

సారంగపూర్‌లో శ్రీరామ క్రతువు

బోధన్, జూన్ 4

భక్తరామదాసు (కంచర్ల గోపన్న) సారంగపూర్ గ్రామం సమీపాన నిర్మించిన హనుమాన్ దేవాలయంలో 11 రోజులపాటు శ్రీరామయజ్ఞం వైభవంగా జరిగినది. ఈనెల 2న జరిగిన పూర్ణాహుతితో క్రతువు పూర్తి అయినది.

ప్రజావాణి

"నాగార్జునసాగర్ సర్వస్వం" ప్రచురణ

ఆర్యా!

"నాగార్జునసాగర్ సర్వస్వము"ను జూలై లో పంటకాల్వలకు నీరువదలే శుభసమయానికి వెలువరించడానికి యత్నిస్తున్నాము. ప్రచురణ సంస్థ నిళ్ళయిచినది

బహుళార్థసాధకమైన అభివృద్ధి దాయకమైన, ప్రయోజనకరమైన, అధ్రుతనోములపట. వాగాగ్రస్తు సాగర్ నిర్మాణములో రాష్ట్ర ప్రజలు ఎదుర్కొన్న ఆటిల సమస్యలు వాని పరిష్కారమునకై పాటిన మహోద్యమాలు గ్రంథస్థం చేయాలనే సంకల్పంతో యీ గ్రంథ ప్రచారణకు సంస్థ కృషి చేస్తున్నది

ప్రాజెక్టు నిర్మాణం అన్ని దశలు పూర్తయినవాడు. సౌందర్యగల సౌందర్యగల ప్రయోజనాలు. సవివరముగా గ్రంథులు మ్యాపులతో 1/4 కొనుసైజులో 209 పేజీలకు తగ్గకుండా గ్రంథం ప్రచురించడానికి ఏర్పాటు జరిగినవి.

కవులు రచయితలు చరిత్రకారులు ఇంజనీర్లు తమతమ రచనలు అందజేస్తే యీ కృషి సఫలమగుటకు సహకరించగలరని ప్రార్థన

గుంటూరు-2 దరువూరి వీరయ్య

ఎడిటర్: యువకళా ప్రచురణలు

* * *

తుంగభద్ర కాలువను పొడిగించాలి

ఆర్యా!

రెండువందల గ్రామములు మరియు రెండులక్షల జనాభాగల గద్వాల, అలంపురం తాలూకాలు ఏ విధమైన నీటి వనరులులేక ఎల్లప్పుడు అతివృష్టి అనావృష్టివలన కరవు కాటకములకు గురియగుచు ఉండేవి ప్రజలను ఇట్టి బాధలనుండి విముక్తులగావించుటకై 1930లో మునీరాబాదునుండి అలంపురంవరకు రెండువందలమైల పొడవుగల తుంగభద్ర ప్రాజెక్టు కాలువను నిర్మించుటకు అప్పటి ప్రభుత్వము సంకల్పించినది ఆ కార్యాతకర్నూలు - కడప కాలువకు ప్రత్యామ్నాయముగ నిజాం ప్రభుత్వం రాజోలిబండ కాలువ నిర్మాణము తలపెట్టింది ఈ ప్రాజెక్టులవలన ఉభయ తాలూకాలలో సుమారు రెండు లక్షల ఎకరములకు సిరులు లభ్యమగు అవకాశముండెను

1956లో తుంగభద్ర కాలువ నిర్మాణము 117 మైలువరకు పూర్తి అయెను రాయచూరువరకు మాత్రము నీటి

ఆహారధాన్యాల పంపిణీ సక్రమంగా జరిగితే గడ్డు పరిస్థితి నివారణ

రాష్ట్ర స్థాయి సలహా సంఘం అభిప్రాయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 6

రాష్ట్రంలో ఆహార పరిస్థితి గురించి "ఆందోళన పొందవలసిన పనిలే"దని ఆహార ధాన్యాల పంపిణీ "సక్రమంగా జరిగితే గడ్డు పరిస్థితిని అధిగమించవచ్చు"నని ఆహార సరఫరా పర్యాట్లపై రాష్ట్ర స్థాయిలో ఏర్పడిన సలహా సంఘం అభిప్రాయపడింది.

కొరతప్రాంతాలకు ఆహారధాన్యాలు సరఫరాకు చేసిన ఏర్పాటుగురించి ఇంకా మిగిలిఉన్న సుమారు 70 వేల టన్నుల ధాన్యాల రవాణాకు ఏర్పాట్ల గురించి నేడు జరిగిన ఈ సమావేశంలో ముఖ్యమంత్రి వివరించినట్టు తెలుస్తున్నది.

ప్రస్తుతం తక్కువ ధరకు సరఫరా చేస్తున్న మైదాకు తమిళనాడు తంజావూరు జిల్లాలోఇంకా అధిక మొత్తంలో పంపిణీ చేయాలని ఈ సంఘం అభిప్రాయపడింది.

రెండవ పంటలో లభిస్తున్న టన్నుల ధాన్యాన్ని సేకరించడానికి కృషి చేయాలని కూడా ఈ సంఘం అభిప్రాయపడింది.

కరువు ప్రాంతాలలో ప్రస్తుతం గైకొన్న సహాయక చర్యలవల్ల సమస్య పూర్తిగా పరిష్కారంకాలేదనీ, ఈసంఘంలోని అధికార పక్షులు అభిప్రాయపడ్డారు. ఆ ప్రాంతాలలో క్రమబద్ధంగా సహాయక చర్యలు గైకొనాలని వారు సూచించారు.

ఆహార ధాన్యాల దొంగ రవాణాను నిరోధించడానికి ముఖ్యంగా కళ్యాణీ మిర్చి కార్ఖానాలు కాలు కాలో కట్టుదిట్టమైన చర్యలు చేయవలసే విషయాన్ని గురించి కాస్తున్నగా చర్చ జరిగింది.

(శ్రీ అనంతపురం జిల్లాలోని పరిస్థితి పై పరిశీలన జరపాలని శ్రీ పురిమల నాగిరెడ్డి ప్రతిపాదించారు ఇంతవరకూ గైకొన్న సహాయక చర్యలను ఇతర కార్యక్రమాలనూ రెవెన్యూబోర్డు సభ్యుడు వివరించినట్టు తెలుస్తున్నది.

గోల్వాల్కర్‌కు రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధం

లోక్ సభకు పోటీ చేయించాలని తీవ్ర కృషి

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 6

రాష్ట్రీయ స్వయం సేవక సంఘం నాయకుడు శ్రీ ఎం.ఎస్. గోల్వాల్కర్ రాజకీయాలలో ప్రత్యక్ష సంబంధాలు ఏర్పరచుకోవాలని కొందరు తీవ్రకృషిని జరుపుతున్నట్టు విశ్వసనీయ వర్గాలవల్ల తెలుస్తున్నది.

ఈ కృషి ఫలించినట్లైతే 1967వ సంవత్సరంజరిగే జనరల్ ఎన్నికలలో ఆర్. ఎస్.ఎస్. నాయకుణ్ణి లోక్ సభకుపోటీ చేయాలని కోరడం సంభవం.

రాష్ట్రీయ స్వయం సేవక సంఘానికి రాజకీయ శాఖయైన జనసంఘం, అటి పరిస్థితిలో గురుజీ పోటీ చేయడానికిఒక భద్రమైన సీటును నిర్ణయించవచ్చు.

శ్రీ గోల్వాల్కర్ ఎన్నికల పోటీలో మర్యాదమైన విజయాన్ని సాధించడానికి వీలుగా పూర్వపు మధ్య ప్రదేశ్ ప్రాంతాన్ని నిర్ణయించవచ్చునని, సందర్భాన్ని పురస్కరించుకొని వెలువడుతున్న సమాచారంవల్ల తెలుస్తోంది.

జనసంఘంలో అగ్రశ్రేణి నాయకులు ఇదివరకే ఇట్టి సూచనలను చేసినట్టు తెలియవస్తోంది.

ఆలేరుపై ఆనకట్ట నిర్మాణానికి కేటాయింపు

హైదరాబాద్, జూన్ 6

వరంగల్లుజిల్లా, మహబూబాబాదు తాలూకా బిక్‌రాజ్‌పల్లివద్ద ఆలేరు నదిపై అవసరమైన నిర్మించే నిమిత్తం ఆనకట్ట నిర్మాణానికి సంబంధించిన డైరెక్ట్ ఇండైరెక్ట్ ఛార్జీలతోసహా మొత్తం రూ. 16,85,681ల ఖర్చుకు ప్రభుత్వ అనుమతి లభించింది.

బి.యస్‌సి.(అగ్రికల్చర్) పరీక్ష ఫలితాలు

HYDERABAD, June 6.

The following is the provisional list of Register Numbers of successful candidates at the undermentioned Examinations in B.Sc. (Agriculture) held in March/April, 1966, by the Andhra Pradesh Agricultural University.

Centre: College of Agriculture, Rajendranagar, Hyderabad

B.Sc. (Agri.)

First Examination

Following have completed the Examination:

4 5 7 8 9 and 10.

Following have passed in the subject(s) mentioned against their Register Numbers:

I I II IV and V; 3 V.

Details of subjects:

I — Agronomy.
II — Agricultural Botany.
III — Agricultural Chemistry.
IV — Entomology & Agricultural Zoology.
V — Agricultural Engineering.
VI — Agricultural Economics.

B.Sc. (Agri.)

Second Examination

Following have passed the Examination:

11 12 13 14 15 16 17 18 19 20

Third Examination

FIRST CLASS in order of merit: 21 23 24 25 26 28 29 30 31 37 39 40 41 42 43 45 48 49 50 52 54 55 61 62 66 67 69 71 76 77 79 80 81 82 83 88 and 97-A.

Following have completed the Examination:

91 92 95 96 and 97.

Following have passed in the subject(s) mentioned against their Register Numbers:

22 I III IV V; 27 I III V VII; 32 I II III IV V VII; 33 I II III IV V; 34 I II III IV V VII; 35 I III IV V; 36 I IV V VII; 38 I II IV V; 44 I II III IV V VII; 46 I IV V VI VII; 47 I IV V VI VII; 51 VII; 53 III V VI; 56 I II III IV VII; 57 I III V; 58 I II III VI VII; 59 I II VI; 60 III V VI VII; 63 I II III V VII; 64 I II IV V VII; 65 I II III IV V VII; 68 III IV V VI; 70 I III IV V VI; 72 I IV VI VII 73 I III VII; 74 I VII; 75 I III IV V; 78 I II V VII; 84 III IV VII; 85 I III IV VII; 86 VII; 87 I III V VI; 89 I III IV V VII.

Details of subjects:

I — Agronomy.
II — Agricultural Botany.
III — Agricultural Chemistry.
IV — Entomology and Agricultural Zoology.
V — Plant Pathology.
VI — Animal Husbandry.
VII — Agricultural Engineering.

B.Sc. (Agri.)

108 — K. Anand Kumar;
164 — A. Veera Raghavulu.
98 — A. Prasad Rao.

SECOND CLASS in order of Register Numbers: 100 01 02 03 06 07 09 11 13 14 15 16 17 18 19 20 23 26 27 32 35 37 41 42 44 45 47 50 54 59 62 63 65 73 and 81.

Following have passed in the subject(s) mentioned against their Register Numbers:

99 I II V VI VII.
105 I II IV V VI VII; 10 I II IV V VI VII; 12 I II IV V VI VII; 21 I II IV V VI VII; 22 III V VI VII; 24 I III V VI VII; 25 I II IV V VI VII; 28 III IV; 29 VII; 30 III IV VII; 31 III IV; 34 III IV V VII; 36 II III IV V VI; 38 III IV; 39 IV V VI VII; 40 IV V VII; 43 II III IV V VI VII; 46 I II IV VII; 48 I IV VI VII; 49 III IV V VI VII; 51 IV V VI VII; 52 I II IV V VI VII; 53 I IV V VI VII; 55 III IV V VI; 56 III V VI VII; 57 I III IV VI; 58 III V VI VII; 61 III; 66 I II IV V VI VII 67 III; 68 III IV V VI VII 69 III IV VI; 70 III IV; 71 I; 72 II IV VI; 75 I III IV VII; 76 II III IV V VI VII; 78 IV.

Details of subjects:

I — Agronomy.
II — Agricultural Botany.
III — Agricultural Chemistry.
IV — Horticulture.
V — Animal Husbandry.
VI — Agricultural Economics.
VII — Extension/Home Science.

"ఏ భేదాలకు స్వస్తి చెప్పడం అవసరం"

కాంగ్రెస్ వాదులకు ముఖ్య మంత్రి ఉద్బోధ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

రాష్ట్ర శ్రేయస్సును దృష్టియందుంచుకొని ఏ విధమైన భేదభావాలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని కాంగ్రెస్ వాదులకు నేడుముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నందరెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వే గెలిపిస్తారనే విషయంలో తనకెటి సందేహం లేదని కూడా ఆయన అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలోని జడ్చర్ల, అర్వపల్లి నియోజకవర్గాలలో 12 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఒక భవనానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ వాదులో అంతరంగికంగా కలవిభేదాలే తనను కలవరపరుస్తున్నాయని ఆయన చెప్పారు.

కళాశాల స్థాపనకూ, తరువాత భవన నిర్మాణానికి ధనసేకరణ చేసిన జడ్చర్ల విద్యాసమితి కృషిని ఆయన ప్రశంసించారు. ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రజల కృషితో స్థాపితమైన కాలేజు కళాశాలల్లో ఇది ఒకటి. ప్రజాసంస్థలకు సముచితసహాయ సహకారాలందజేస్తున్న జడ్చర్ల వర్తక సంఘాన్ని కూడా ముఖ్యమంత్రి ప్రశంసించారు.

ఇటీవల రాష్ట్రంలో, ముఖ్యంగా కోస్తా జిల్లాలలో కళాశాలల స్థాపనలోనూ ఒకరితో మరొకరు పోటీ పడుతున్నారని. అందువల్ల ఒక మాతనకళాశాల స్థాపనకు ప్రజలు ఐదు లక్షలు విరాళం ఇవ్వడం అవసరమని ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు, తెలంగాణాలో కూడా విద్యారంగంపట్ల ప్రజలలో ఆసక్తి ఉత్సాహం పెల్లుబుకుతోందనీ, జిల్లా పరిషత్తుల ఆధ్వర్యంలో అనేక ఉన్నత పాఠశాలలు నెలకొల్పుకొంటున్నదనీ ఆయన చెప్పారు. ఈ విషయంలో మరింత ఎక్కువగా నిధులు సమకూర్చాలని రాష్ట్రప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం మరింతగా ఋణాలు గ్రాంటు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోంది అని ఆయన తెలియజేశారు.

అంతకు ముందు ప్రసంగిస్తూ డాక్టర్ బి. రామకృష్ణారావు, జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా అన్ని రంగాలలో మానెకు బడి ఉన్నదన్న విషయాన్ని ప్రస్తావించి, కాపుల త్రవ్వకానికి తెరువుల మరమ్మత్తుకూ ప్రభుత్వం ఉదారంగా ఆర్థిక సహాయం చేస్తోందని చెప్పారు శ్రీ సెలం జలవిద్యుత్ ప్రాజెక్టు నిర్మాణంతో ఈ ప్రాంతంకూడా లాభపడుతూందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో 23 వెలకు పైగా గ్రామాలున్నాయనీ. వీటిలో ఆరువేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేశామనీ, వచ్చే ఐదు సంవత్సరాలలో కనీసం మరో 8 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి, సరఫరా చేస్తామనీ ఆయన చెప్పారు.

అంతకు ముందు విద్యా సమితి అధ్యక్షుడు డాక్టర్ బి. రామకృష్ణారావు ముఖ్యమంత్రికి స్వాగతం చెబుతూ, మహబూబ్‌నగర్ జిల్లాఅన్నివిధాలా వెనుకబడడం దృష్ట్యా, ఈ కళాశాల నిర్వహణకు ప్రాంతీయ సంఘం నిధులను త్వరితగతిగా విడుదల చేయాలనీ. ఉదారంగా ప్రభుత్వం గ్రాంటు ఇవ్వాలనీ, కోరారు. మూడు సంవత్సరాల క్రితం 28 గురు విద్యార్థులతో ప్రారంభమైన ఈ కళాశాలలో ఇప్పుడు 800 మంది విద్యార్థులున్నారు. ఇది ప్రస్తుతం ఒక ఫ్యాక్టరీ గోదాములో పని చేస్తుంది. మాతన భవన నిర్మాణంకోసం 20 ఎకరాల భూమిని కొన్నామని శ్రీ రామకృష్ణారావు చెప్పారు.

ఈ కళాశాలకు జిల్లా పరిషత్తు 25 వేలు విరాళంగా ఇవ్వ నిశ్చయించిందనీ అందులో భాగంగా పది వేల రూపాయలు ప్రస్తుతం సమర్పిస్తోందనీచెబుతూ జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ కె. కె. రెడ్డి 20 వేల రూ చెక్కును ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ చెక్కును కళాశాల సంఘం కార్యదర్శి శ్రీ కె. శేషవులు ముఖ్యమంత్రి అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ప్రధానమైన ప్రాజెక్టుమీద నిర్మించబోయే గనుక ఈ జిల్లా అవసరాల గురించి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధతో పరిశీలి చవచ్చునని ముఖ్యమంత్రి అశాభావం ప్రకటించారు.

పత్రికసంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎస్. రెడ్డి, గుజ్జా విశ్వనాథగుప్త ముఖ్యమంత్రిని సన్మాన పత్రాలు సమర్పించారు. శ్రీ శేషవులు వందన సమర్పణ చేశారు

పంచాయతీ పరిపాలకుల బాధ్యతలు

పంచాయతీ పరిపాలకుల వంతల్లో పని చేసే అధికారులు, అనధికారులు పరస్పరం సంపూర్ణ సద్భావం సహకారాలతో శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

సమతమ పదవులు. అధికారులు ప్రజా సేవ చేయడానికే వారికి లభించాయనీ. అని వారు వ్యక్తి గతంగా నాశపడడానికి ఉద్దేశించిన ఎంత మాత్రం కావనీ వారు గుర్తించాలనీ ఆయన చెప్పారు,

అధికారులు పంచాయతీ పరిపాలన ఆశయాలు, పద్ధతులు అర్థం చేసుకోకపోవాయ నిరాకరణ ధోరణిలో వ్యవహరిస్తున్నందు వల్ల అలు పంచాయతీ పరిపాలనే అవస్థాపాలవుతోందని అంతకుముందు శ్రీ కె. కె. రెడ్డి పెలిబుచ్చిన అభిప్రాయంపై ముఖ్యమంత్రి ఈ విధంగా వ్యాఖ్యానించారు

శ్రీ కె. కె రెడ్డి తరవాత ముఖ్యమంత్రిని కలుసుకొన్నప్పుడు కూడా జిల్లా లోని సీనియర్ అధికారులు పంచాయతీ పరిపాలనా సంస్థలలోని అధికారులతో సహకరించే పని చేయడం లేదని ఫిర్యాదు చేశారు జిల్లాలో కరవు బాయిలో కొంత ఇంకాలోగి పోలేదని కూడా ఆయన చెప్పారు

మహబూబ్‌నగర్‌లో కెమేరా క్లబ్ ఏర్పాటు

మహబూబ్‌నగర్, జూన్ 6

ఇక్కడ ఏర్పాటైన కెమేరా క్లబ్‌కు రిజిస్ట్రేషన్ బోర్డు ఐదవ అధ్యక్షుడు శ్రీ ఎస్ భగవాన్ దాస్ ఇటీవల ప్రారంభోత్సవం చేసారు ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ కలెక్టర్ శ్రీ ఎస్. ఎస్. అచంట అధ్యక్షత వహించారు ఆయన ముఖ్య అతిథి శ్రీ భగవాన్ దాస్‌కు స్వాగతంచెప్పి క్లబ్ ఆశయాలు లక్ష్యాలను వివరించారు.

ఈ సంస్థ సభ్యులు దీనిని రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సమాఖ్యకు అనుబంధ సంస్థగా రూపొందే ఉద్దేశంలో ఉన్నట్టు కలెక్టర్ శ్రీ అచంట వెల్లడించారు.

శ్రీనగర్ సమీపంలో అనేక పాకిస్తాన్ ఆయుధాల ఆచూకీ

శ్రీనగర్ జూన్ 6 (పిటిఐ)

ఇక్కడికి 8కి మైళ్ళ దూరాన గల బందిపూర్ సమీపంలో పాకిస్తాన్ ఆర్మీ వెస్ట్ ఫ్యాక్టరీ గుర్తులుగల ఒక పెద్ద ఆయుధాల మందుగుండుక ప్పసామాను కనిపించింది.

అధికారులు ఆయుధాల సంఖ్యమందుగుండు సామాను పరిమాణం ఎంతఉన్నదీ కచ్చితంగా చెప్పలేదుగాని ఈ కుప్పలో అనేక చేతిబాంబులు, స్టెన్ గన్‌లు ఉన్నాయని పిటిఐ విలేకరి పి ఓ ఎఫ్. గుర్తులున్నాయనీ వారు తెలియజేశారు. ఈ ఆయుధాలు మందుగుండు సామాను రాష్ట్రంలో విధ్వంసకచర్యలు జరపడానికి ఉద్దేశించినవనవి కూడా వారు చెప్పారు.

ఈ సందర్భంలో 15 మందికి అరెస్టు చేశారని ఉన్నతాధికార వర్గాల ద్వారా తెలిసింది

కడప జిల్లాగ్రామంలో ఇరువర్గాల కొట్లాట

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 6

కడపజిల్లాలోని సిరిగవల్లి గ్రామంలో రెండు వర్గాలవారు ఇళ్ళదాడులమీద ఒకరిమీద ఒకరు రాళ్ళవర్షం కురిపించుకొంటుండగా పోలీసు చెదర గొట్టడానికి పోలీసులు భాష్పశుటాలు కాల్చవచ్చింది.

ఇక్కడ అందిన ప్రభుత్వ సమాచారానిబట్టి రెండు ముఠాలకు చెందిన 80 మంది ఈలెలు కర్రలు, రాళ్లు పట్టుకొని పొరాటానికి తలపడ్డారు,

పోలీసులు గాలిలో కాల్పులు జరిపిన తరువాత పద్దు మణగింది.

మంటలనార్పడానికి కొత్త పరికరం

లండన్ జూన్ 6

మంటలను సులభంగా ఆర్పివేయడానికి ఉపయోగపడే కొత్త పరికరం "స్పార్క్స్‌మన్"ను ఇటీవలమార్కెట్‌లో ప్రవేశపెట్టారు. అగ్నిప్రమాదల నివారణకు ఉపయోగపడే పరికరాలన్నిటికంటే బాగా పనిచేసే పరికరం "స్పార్క్స్‌మన్" ఒకచోట మంచి మరొక చోటకు సులభంగా తీసుకువెళ్ళవచ్చు దీనిని.

దీని బరువు 3 కి లో గ్రాములు మాత్రమే పని చేయించడం చాలా సులభం లోభ్రాముని ఒత్తిగానే యీ పరికరంలోనుంచి "బి సి ఎఫ్ "వాయువు బయటికి వచ్చి మంటలను ఆర్పివేస్తుంది. ఈ వాయువువల్ల పరిసరాలకు గాలోహాలు, వస్త్రాల వంటి వాటికిగానీ చెరు చేమీజరుగదు.

మంటలను ఆర్పడానికి ఉపయోగించే వాయువులన్నింటిలోనూ, "బి.సి.ఎఫ్" చాలా వేగంగా పనిచేస్తుంది—నిరపాయకరమైనది.

నేపాల్ కొత్త మారకంరేటు

ఖాట్మండూ, జూన్ 6

ఖాట్మండూ: నేపాల్, భారతద్రవ్యం విలువను బాబాపు సమాన స్థాయికి కొనివస్తూ, నేపాల్ ప్రభుత్వం కొత్త మారకం రేటును నేడు ప్రకటించినది.

ఇదివరకు భారతదేశపు 100 రూపాయలు 160 నేపాల్ రూపాయలకు సమానంగా కొత్త రేటు ప్రకారం భారతదేశపు 100 101-55 నేపాల్ రూపాయలకు సమానం.

సుందరయ్య విమర్శ

విజయవాడ జూన్ 6 (పిటిఐ)

అమెరికా ప్రపంచ బ్యాంకు ఇతిడికై రూపాయి విలువ తగ్గించడంవల్ల అమెరికా సహాయంపై మరింతగా ఆధారపడేటు కాంగ్రెస్ ప్రభుత్వం చేసినదో స్పష్టమవుతున్నదని అతివాద కమ్యూనిస్టు పార్టీ వాయకుడు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్య వ్యాఖ్యానించారు.

ఈ "తప్పుడు చర్య"వల్ల కేవలం గుత్త వ్యాపారులే లాభపడతారనీ దీని వల్ల ప్రమాదకరమైన పరిణామాలు చెలరేగుతాయని పార్టీ పత్రికలో వ్రాశారు.

పాడక వస్తువుల ధరలు తగ్గకపోవడం గాయని శ్రీ వాపిలాల ఆందోళన పర్యటించగా అమెరికాసామ్రాజ్యవాదులకు లొంగుబాటే "రూపాయి విలువ" తగ్గింపు అని ఎత్తిచూపినది. ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యనారాయణరెడ్డి విమర్శించారు.

మిట్టపల్లి విద్యుచ్ఛక్తి సౌకర్యం కల్పనకు అంగీకారం

హైదరాబాద్ జూన్ 6

నిజామాబాద్ జిల్లా మిట్టపల్లి రాంపూర్ గ్రామాలలో వ్యవసాయ పారిశ్రామిక గృహావసరాల నిమిత్తం ముమ్మరంగా పిడిదీపాల నిమిత్తం సుమారు రూ 1,73,420ల ఖరుచుతో విద్యుచ్ఛక్తి సౌకర్యం కలిగించే పతిప్రాదనకు విద్యుచ్ఛక్తిబోర్డు చీఫ్ ఇంజనీరు అంగీకరించారు.

ప్రభుత్వ హామీల సంఘం

హైదరాబాద్ జూన్ 6

ప్రభుత్వ హామీల సంఘం 1966 జూన్ 14న మధ్యాహ్నాలో 3 గం కు 15న ఉదయం 11 గం. లకు హైదరాబాదు, పబ్లిక్ గార్డెన్ లోని విధాన సభ భవనాలలో గల కమిటీ హాలులో సమావేశమై మిగిలిన యితరని వేకల్ని అనుబంధ పరిశీలనమై ముసాయిదా నివేదికను సిద్ధం చేసే విషయమై పరిశీలిస్తుంది.

మేలురకం విత్తనాల వినియోగంలో రైతులకు శిక్షణ

పథకానికి వ్యవసాయ మంత్రి ఏ.సి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 6

విత్తనాల ఉత్పత్తిలో అధునిక పద్ధతులను రైతులకు బోధించడానికి ఉద్దేశించిన శిక్షణ కార్యక్రమాన్ని వ్యవసాయ మంత్రి శ్రీ ఏ.సి. సుబ్బారెడ్డి నేడు రాష్ట్ర వ్యవసాయ పరిశోధనా కేంద్రంలో ప్రారంభించారు

ప్రజలు తమ అలవాట్లను మార్చుకోవాలని చెప్పుతూ ఎకరానికి బియ్యం కంటే దుచికారము పుష్టికరము అయిన జొన్నలు సజ్జలు వాడకుండా మాకాలేనా వాడటానికి సిద్ధపడటం ఎంతైనా శోచనీయమని ఆయన అన్నారు

అంతకుముందు వ్యవసాయ శాఖ డైరెక్టరు టి.వి. రెడ్డి మాట్లాడుతూ మిశ్రమ రకం కొన్న జొన్నలు ఉత్పత్తి పెరగడానికి దోహదం చేకూర్చగలదని అన్నారు

వ్యవసాయ పరిశోధనా కేంద్ర ప్రధానాధికారి శ్రీ పి గోవిందరావు అధికోత్పత్తిరకాలపై నివేదిక సమర్పించారు

ఫిలిప్పైన్స్‌లో రూపొందించిన పద్ధతి ప్రకారం మనం పండించడానికి మూడుపంటలు పండుచున్నదని తైచుంగ్-65చియనన్ 8 తైచుంగ్ పేటిక్ విత్తనాలు వాడి పండించడానికి యకరానికి 21,000పాన్లు ధాన్యం ఉత్పత్తిచేయవచ్చునని ఆయన అన్నారు

శ్రీ ఎస్. చెన్నారెడ్డి మాట్లాడుతూ ఉత్పత్తి తక్కువగా వచ్చే భూమిలో కూడా మిశ్రమ జొన్న బాగా పండిందని తెలుపుతూ మిశ్రమరకాల సాగుకు కావలసిన ఎరువులు సరఫరా చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

పెద్దరాజాపేట తాలూకా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం భోజిరెడ్డి అవసరమైన పరికరాలు ఎరువుల కోటాలు మంజూరు చేయాలన్నారు. హిరాజాపేట్ కు చెందిన శ్రీ దిగజూమ్ లింగెపెల్లి కి చెందిన శ్రీ రామిరెడ్డికూడా మాట్లాడారు.

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ బి రామచంద్రారెడ్డి వందన సమర్పణ చేసారు.

విద్యార్థులకు సంగ్రహ పాఠాలు వ్రాసిపెట్టే పద్ధతి పోవాలి

సైన్సు టీచర్లకు విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు హెచ్చరిక

[ఆంధ్రభూమి ప్రతినిధి]

హైదరాబాద్ జూన్ 6

విద్యార్థులకు నోట్స్ వినిమయ సంగ్రహాలు వ్రాసిఇవ్వడం సైన్సు లోనే కాక కూడా సర్వ సాధారణమైనదని విద్యాశాఖ జాయింట్ డైరెక్టరు శ్రీ కె. జగన్నాథం చేడిక్కడ న్యూసైన్సు కాలేజీలో మిడిల్ స్కూల్ సైన్సు టీచర్లు వేసవి శిక్షణశిబిరంలో మాట్లాడుతూ విమర్శించారు.

సైన్సులోరూఢ పద్ధతిలో టీచర్లు మార్పులు ప్రవేశపెట్టాలని ఆయన కోరారు.

ఈ టీచర్లందరికీ అకాడమీ ఇచ్చిన సైన్సు బోధనా పరికరాల పేటికలను ఆయన అంచన ప్రాయంగావారికి అందజేసారు.

వేసవి పాఠశాల గౌరవ డైరెక్టరు శ్రీ సి. మదరసన్ పాఠశాల నివేదిక సమర్పించారు. ఈ పాఠశాలలో మెదక్ జిల్లానుండి 12మ ది హైదరాబాద్ నుండి 16 మ ది నగరంనుండి 18 మందిపాల్గొంటున్నారు.

మొదటలకాడమీ గౌరవాధ్యక్షుడైన శ్రీ సి వి డి, మూర్తి మాట్లాడుతూ వేసవి పాఠశాల నిర్వహణ కార్యక్రమం అనాతరం స్కూల్ సైన్సు పరిశోధనశాల పరిశోధన కార్యక్రమ పథకం పారంభం కాగలదని ఆయనఅన్నారు.

డాక్టరవండి

మీ ఇంటివద్దనే హోమియోపతివైద్యం చేసుకుని ఎమ్.డి. హెచ్. డిప్లమాను సంపాదించండి. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కూడా ఏర్పాటు చేయబడును. ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

HIND HOMOEOPATHIC COLLEGE
(A.P.) Sonepat (P.B.)

టెండరు నోటీసు

వరంగల్లులోని రీజియల్ ఇంజనీరు-గుంటూరు, కాజీపేట, హన్మకొండ, యిదివరకు ప్రకాశిత సామాన్యలు ఒకటిగాని పూర్తిగా గాని తేదీ 1-7-66 నుండి 31-12-66వరకు సరఫరా చేయుటకు నీలు లేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు తేదీ 30-6-66 సాయంత్రం 3 గంటలలోపుగా అందజేయవలయును వివరములు హోట్లలు ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును. టెండరు హోజరయిన టెండరుదార్లు సమక్షంలో 30-6-66 సాయంత్రం 3-40 గంటలకు తెరువబడును.

1. వంటచెరుకు
2. బొగ్గులు
3. పాలు
4. పప్పులు వగైరా
5. పోపు సామానులు వగైరా
6. మాంసము
7. కోడిమాంసము
8. కోడిగ్రుడ్లు
9. కూరగాయలు
10. దుంప కూరగాయలు, కొబ్బరి గాయలు వగైరా
11. ఇంగ్లీషు కూరగాయలు
12 కాఫీపొడి

టెండరు ఫారము షెడ్యూళ్ళు ఒక్కొక్కటి రు 1-50 పైసలు చెల్లించి హోట్లలు ఆఫీసునుండి తేదీ 15-6-66 నుండి 29-6-66 (ఉదయం 10-30 నుండి సాయంత్రం 5 గంటల వరకు మరియు 30-6-66 2 గంటల లోపుగా పొందవచ్చును. టెండరు ఫారములు పోస్టులో పంపించవలయునని టెండరు ఫారము ఖరీదు తోబాటు అదనముగా ఒక రూపాయి పంపించవలయును. నినిత

గమనిక:- పై అయిటములలో 127 అయిటములు నిషేధించి చేయవలసిన జాబితా 1-8-66 నుండి 31-12-66 వరకు మాత్రమే

(సం) ప్రిన్సిపాల్ అండ్ వార్డెన్

వివిధవర్గాల ఆందోళన

(1వ పేజీ తరువాయి

లర్ ప్రముఖ అర్థశాస్త్రవేత్త డాక్టర్ డి. ఆర్. గాడ్గిల్ ప్రభుత్వం ఇచ్చిన అవలంబించిన విధానాల వైఫల్యాన్నే ఈ నిర్ణయం చెల్లడి నిరూపించారు. మాజీ ఆర్థికమంత్రి శ్రీ దేశ్‌ముఖ్ వ్యాఖ్యానించ నిరాకరించారు.

ఉత్కళ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ శ్రీ రామచంద్రదాస్ దేశ ఆర్థిక వ్యవస్థభిన్నం కాగల దన్నారు.

రూపాయి విలువ తగ్గించడానికి ప్రభుత్వం చెప్పే కారణాలు ప్రజలు అంగీకరించదని జాతీయార్థిక పరిశోధనా మండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ లోకనాథన్ ఆందోళన వెలిబుచ్చారు.

పార్లమెంటును వెంటనే సమావేశపరచాలని కమ్యూనిస్టుపక్షాలలోరారు అమెరికా హామ్రాజ్యవాదుల అదేశాలను పురస్కరించుకొని ప్రభుత్వం దేశ ప్రజల ప్రయోజనాలకు విరుద్ధం కలిగించిందని మితవాద కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం ప్రకటించింది.

కాంగ్రెసు దుష్పరిపాలనను సహిస్తున్నవారు పదిహేనేళ్ళ దుష్పరిపాలనా అనివార్య ఫలితాన్ని కూడా భరించవలసిందేనని శ్రీ రాజగోపాలాచారి అన్నారు.

అప్పులుచేసి పట్టనందుకు వచ్చేతరాల వారుమనల్ని దూషించగలరనిరూపాయి విలువ తగ్గించవున్నంతకాలం ఆగేట్టులేదని డాక్టర్ లోహియా అన్నారు.

చర్మకార పరిశ్రమపై ప్రభావం

మద్రాసు: రూపాయి విలువతగ్గింపు ఫలితంగా, ముడితోళ్లు చర్మాలధరలు, తోళ్ళను పదును చేయడానికి అవసరమైన యంత్రాల దిగుమతి ధరలు, తదితర పరికరాల ధరలు పెరగగలవని ఈ పరిశ్రమకు సంబంధించిన ఒక ప్రతినిధి నేడు చెప్పారు.

ఎగుమతులపై కొత్తగా విధించే పదిశాతం సుంకంనుండి తోళ్ళ ఎగుమతులకు మినహాయింపు లేనపక్షంలో తూర్పు యూరప్ దేశాలకు తోళ్ళ ఎగుమతి వ్యాపారం బాగా దెబ్బతినగలదని ఆ ప్రతినిధి అన్నారు.

పొగాకు ఎగుమతులు

రూపాయి విలువ తగ్గింపు వల్ల స్టర్లింగ్ ప్రాంతంలో మన దేశపుపొగాకు ధర తగ్గినప్పటికీ. పొగాకు ధర వెంటనే పెరుగుతుందని తాను భావించడంలేదని మద్రాసులో పొగాకు ఎగుమతుల అభివృద్ధి మండలి ప్రతినిధి చెప్పారు.

ఎగుమతుల ప్రోత్సాహక పథకం క్రింద మతులకు చాలాకొద్ది ప్రయోజనం మాత్రమే లభిస్తున్నదని ఎగుమతుల ప్రోత్సాహక పథకాన్ని ఇప్పుడు రద్దు చేయడంవల్ల పొగాకు ఎగుమతులకు దెబ్బతగలబోదని ఆ ప్రతినిధి చెప్పారు.

ఫిల్మ్‌పరిశ్రమకు తీవ్ర విఘాతమని ప్రకటన

రూపాయి విలువ తగ్గింపు దేశంలో చలన చిత్ర పరిశ్రమకు తీవ్ర విఘాతం కాగలదని భారత చలనచిత్ర పరిశ్రమ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎ. ఎల్. శ్రీనివాసన్ నేడు మద్రాసులో చెప్పారు.

దిగుమతి చేసుకొనే ముడి ఫిల్మ్‌ధర 50 శాతం పెరుగుతుందని ఆయన అన్నారు.

ఎగుమతుల ప్రోత్సాహక పథకం రద్దువల్ల, కలర్ చిత్రాల నిర్మాణం దెబ్బతినగలదని చెప్పారు.

ప్రభుత్వ నిర్ణయాల ఫలితంగా చలనచిత్ర పరిశ్రమకు సంబంధించి ఉత్పన్నమైన తీవ్ర పరిస్థితుల గురించి కేంద్ర వాణిజ్య సమాచార శాఖ మంత్రులతో చర్చలకై శ్రీ శ్రీనివాసన్, శ్రీ బి నాగిరెడ్డి నేడు ఢిల్లికి వెడుతున్నారు.

తేయాకు పరిశ్రమకు "దెబ్బ"

తేయాకు ఎగుమతులపై కిలోగ్రాముకు రెండు రూపాయల వంతున సుంకం విధింపువల్ల. తేయాకు పరిశ్రమ దెబ్బతినగలదని ఎర్నాకులంలో సౌత్ ఇండియన్ యునైటెడ్ ప్లాంటర

నగరంమీదుగా రణదివే నంబూద్రిపాద్ తెనాలి పయనం

సికింద్రాబాద్ జూన్ 6 ఎఎఎస్

అతివాద కమ్యూనిస్టు పార్టి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీయుతులు ఇ.యం.యస్. నంబూద్రిపాద్. బి.టి. రణదివే తెనాలి వెడుతూ నిన్న నగరానికి వచ్చారు. శ్రీ తరిమెల నాగిరెడ్డికూడా వారి వెంట ఉన్నారు.

నగర కమ్యూనిస్టుపార్టి నాయకులు శ్రీయుతులు ఎస్. పాలమూర్తి. యం. కె. స్వామి స. రామన్ నాయర్ ప్రభృతులు రైల్వే స్టేషన్‌వద్ద వారికి స్వాగతమిచ్చారు. శ్రీ పాలమూర్తి నాయకులకు పూలమాలలు వేసారు.

పార్టి సభ్యులు పానుభూతి పరులు నాయకులకు స్వాగతం చెప్పారు.

బోధన్‌లో నిమయజార్జ సహకారసంస్థ ఏర్పాటు

బోధన్. జూన్ 6

బోధన్ వినిమయజార్జి కోఆపరేటివ్ స్టోర్సుకు స్థానిక ఆర్. డి. వి. శ్రీ ప్రభాకరరావు ప్రారంభోత్సవం చేసారు.

ఈ కార్యక్రమానికి శ్రీ వి. వి. కుల్కర్ణి (మెడికల్ ఆఫీసర్) అధ్యక్షత వహించారు. సభలో స్టోర్సుడైరెక్టరు శ్రీ యోగిరాజ్, శ్రీ లక్ష్మణ్ రావు ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖులలో శ్రీయుతులు శ్రీనివాసరావు (వంబాయతీ నిమితి అధ్యక్షుడు కె. గోవిందు ప్రభృతులు కలరు. ఉపన్యాసాల అనంతరం స్టోర్సులో అమ్మకం ప్రారంభమైనది.

"విటో మిక్స్"
అందరూ తీసుకోదగిన
పుష్టికరమైన పానీయం
డిస్ట్రిబ్యూటర్లు:
ది సెంట్రల్ ఇండస్ట్రియల్
అండ్ ట్రేడింగ్ కార్పొరేషన్
6-7-88, ఆర్. పి. రోడ్,
సికిందరాబాద్ ఫోన్: 74810

ఢిల్లీలో అక్టోబరులో అలీనరాజ్యాల సభ

ప్రెసిడెంటు నాసర్‌తో చర్చలు అనంతరం దినేష్‌సింగ్ వెల్లడి

కైరో. జూన్ 6 పి. టి. ఐ.

మూడు అలీన రాజ్యాల శిఖరాగ్ర సమావేశం న్యూఢిల్లీలో ఈ యేడు అక్టోబర్ నవంబర్ నెలలో జరగడానికి ప్రెసిడెంటు నాసర్ అంగీకరించారని భారతవిదేశాంగశాఖ స్టేటుమంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్నటిరోజున ఇక్కడ వెల్లడించారు.

శిఖరాగ్ర సమావేశం జరిగే తేదీలు త్వరలో నిర్ణయించబడుతాయని ప్రెసిడెంటు నాసర్‌తో 75 నిమిషాలు జరిపిన తరువాత శ్రీ సింగ్ చెప్పారు. అక్టోబర్ నెలలో శిఖరాగ్రసమావేశం జరగడం సంభవం.

ఈ సమావేశాన్ని ఢిల్లీలో జరపడానికి యుగోస్లావియా ప్రెసిడెంటు టిటో ఇదివరకే అంగీకరించారు.

ఢిల్లీకి రావడానికి ప్రెసిడెంటు బావర్ అంగీకరించడం దృష్ట్యా ప్రారంభంలో నూచించిట్టుగా, శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనడానికి ఏడేశాంగమంత్రులు సన్నద్ధులవడం సంభవం.

అలీనవిధానం ఆసియాలో పరిస్థితి వైనా, ఇండోనీషియా, వియత్నామ్ అరబ్ ప్రపంచంలోని పరిణామాలు మొదలైనవాటికి సంబంధించిన విషయాలపై శ్రీ దినేష్ సింగ్, ప్రెసిడెంటు నాసర్‌తో జరిపిన చర్చలలో రష్యా విదేశాంగశాఖమంత్రి డాక్టర్ మహమ్మద్ ఘాజీలో సిరియా ఆధీకరణ వర్తమాన దేశాలలో అణ్వస్త్రాల వ్యాప్తి మొదలైన విషయాలకు సంబంధించిన విషయాలపై శ్రీ దినేష్ సింగ్ చర్చలు జరిపారు.

జీపు ప్రమాదంలో పి.డబ్ల్యు.డి ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు గాయాలు

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాదు, జూన్ 6

పబ్లిక్ వర్క్సుశాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ శేషాచారి (ఐ బి) తన సిబ్బందిలోని ఇద్దరు సభ్యులతో కలసి జీపులో నిజామ్‌సాగర్ నుండి తిరిగి వస్తుండగా జీపు ప్రమాదానికి లోనైనది. ప్రమాదంలో వారు స్వల్పంగా గాయపడ్డారు.

కారు రేసులో ఫైర్‌స్టోన్ పైర్లకు విశిష్టస్థానం

హైదరాబాద్, జూన్ 6

గత నెల 30న అమెరికాలోని ఇండియానాలో ఇండియా నేషనల్స్ స్వర్ణోత్సవ రేసుల సందర్భంగా జరిగిన 600 మైలు రేసులో ఇంగ్లాండ్‌కు చెందిన గ్రాహమ్ హిల్ ఫైర్‌స్టోన్ టైర్లుతో కూడిన అమెరికన్ రెడ్ బాల్ లో లాభార్జుకారును నడిపి పోటీలో విజయాన్ని సాధించారు. ఏటా జరిగే మోటారు రేసులలో ఫైర్ స్టోన్ టైర్లకు విజయం లభించడం పరిపాటి అయినది.

ఫైర్ స్టోన్ టైర్లకు ఈసారి లభించిన విజయం నలభై మూడవది. పోటీలో పాల్గొన్న ఫ్యాక్టరీడ్‌కు చెందిన జిమ్ క్లార్కుకు అమెరికాకు చెందిన జిమ్ మక్ ముర్రేకు ద్వితీయస్థానియసాధాలు లభించాయి. ఈ రెండు కారు ఫైర్ స్టోన్ టైర్లు వాడారు. రేసులనిమిత్తం నచ్చిన 33 ఎంట్రీలలో 17 ఎంట్రీలకు సంబంధించిన పోటీదారు తమ కార్లకు ఫైర్ స్టోన్ టైర్లను ఎన్నిక చేసారు. ఈ టైర్లు మన్నిక విషయంలో వంకపెట్టడానికి వీలులేనివి.

క్షేత్ర ప్రచార కార్యాక్రమాలు

హైదరాబాద్, జూన్ 6

సమాచార, పౌర సంబంధ శాఖ శాఖాలకు క్షేత్రప్రచార కార్యక్రమాలు 1966 ఏప్రిల్ నెలలో వివిధ జిల్లాలలో 6,18,610 మందిని అవర్తింపాయి. జిల్లా పౌర సంబంధ అధికారులు ఏర్పాటు చేసిన 153 సినిమా ప్రదర్శనలను 1,59,850 మంది తిలకించారు. 67 ఎగ్జిబిషన్లకు 1,13,800 మంది హాజరయ్యారు. 100 సంగీత నాటక ప్రదర్శనలకు 89,010 మంది విచ్చేశారు. 147 బహిరంగ సభలకు 1,59,950 మంది వచ్చారు.

నవ్యకళా భారతి వార్షికోత్సవం: పోతూరూచికి సన్మానం

(ఆంధ్రభూమి సచిత్రవిత్రి)

హైదరాబాద్ జూన్ 6

నవ్యకళా భారతి ద్వితీయ వార్షికోత్సవం పందర్భంగా నిన్న రవీంద్ర భారతిలో జరిగిన సమావేశంలో సుప్రసిద్ధ రచయిత శ్రీ పోతుకూచి సాంబశివరావును సన్మానించారు. సమావేశానికి సంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్ రఘురామారావు అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంలో ప్రచురించిన ఒక ప్రత్యేక సోవనీరు ను హైదరాబాద్ జిల్లా పరిషత్ అధ్యక్షుడు శ్రీ ఎమ్. భోజిరెడ్డి ఆవిష్కరించారు.

శ్రీ గొల్లపూడి మారుతిరావు శ్రీ నండూరి విఠల్ తమ ప్రసంగాలలో నాటక సంస్థల సంఖ్య విపరీతంగా పెరిగి పోవడం పట్ల ఆందోళన వ్యక్తపరచారు. ఒక నటుడు ఒక నాటకాన్ని విజయవంతంగా పేలాడంటే వెంటనే తన స్వంత నాటక సంస్థను ప్రారంభిస్తాడని ఒక సంస్థలో పే ఉంటూవాడు మంచి నాటకాలు వేద్దామని యత్నించడం లేదని సమాధానం రావు అన్నారు.

శ్రీ విఠల్ నాటక సమాజాల నుండి నటులు ఈ విధంగా చీలిపోయే వేరే సంస్థలు పెట్టుకోవడం వల్ల ప్రతిభ కలవారు విడిపోయి నాటకాలు విజయవంతం కావడం లేదని అన్నారు.

శ్రీ పోతూ కూచి సాంబశివరావు తనకు సన్మానం నినినందుకు సంస్థను అభినందిస్తూ తమ అనుభవాలు కొన్ని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలలో నాటకశాలలు నిర్మించాలని సూచించారు.

శ్రీ భోజరెడ్డి నవ్యకళా భారతి దృష్టికి ప్రశంసించి సోవనీర్ ను ఆవిష్కరించారు

కార్యక్రమం కుమారి శారద ప్రార్థనతో ప్రారంభమైనది. కార్యదర్శి వి. వి. ప్రసాద్ సంస్థ నివేదికను సమర్పించారు. అధ్యక్షుడు శ్రీ రఘురామారావు అతిథులకు స్వాగతం చెప్పారు. ఉపాధ్యక్షుడు శ్రీ భాగేశ్వరరావు శ్రీ పోతుకూచికి సన్మానపత్రాన్ని సమర్పించారు.

తర్వాత వినోద కార్యక్రమం "కథ కంచికి" అనే నాటక ప్రదర్శన జరిగాయి.

అధికోత్పత్తి సాధనకు రైతును ప్రోత్సహించే సహకారత్వం అవసరం

వ్యవసాయ యూనివర్సిటీ వైస్ చాన్సెలర్ ఓ. పుల్లారెడ్డి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్. జూన్ 6

అధికోత్పత్తి సాధించడంలో రైతులకు ప్రోత్సాహం కల్పించడానికి స్థానిక సహకారత్వం నిర్మాణంకావాలని వ్యవసాయ యూనివర్సిటీ వైస్‌చాన్సెలర్ శ్రీ ఓ పుల్లారెడ్డి నేడిక్కడ సూచించారు వ్యవసాయ పరిశోధన రైతులకు ఉపయోగపడాలని అన్నారు వ్యవసాయ యూనివర్సిటీ ఉత్పత్తి కార్యక్రమాలకు సంబంధించి అభివృద్ధి మార్పుల ప్రచారం చిరులను కూడా చేపట్టినదని ఆయన అన్నారు. విద్యా విషయకమైన ఈవిస్తరణ కార్యక్రమం మొదలు జిల్లాలలో వ్యవసాయ కళాశాలలున్నచోట్ల ప్రచారం కలిగించగలరని ఆయన ప్రకటించారు.

రాజేంద్రనగర్ అధ్యయన కేంద్రంలో అధికోత్పత్తి నిచ్చే విత్తనాలు బ్లాక్ అధికారులపాత్ర అనే విషయంపై మూడు రోజులు జరిగిన చర్చాగోష్ఠిలో ఆ త్యోపన్యాసం చేస్తూ శ్రీ పుల్లారెడ్డి పైవిధంగా అన్నారు.

సిపి సెక్రటరీ శ్రీ కె.ఎస్. అనంతరామన్ అధ్యక్షోపన్యాసం చేస్తూ అధికారులు అనధికారులమధ్య సమన్వయం ఉండాలన్నారు

పంచాయతీ రాజ్‌శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ ఎ.కృష్ణస్వామిఅయ్యంగార్ తదితరులు కూడా ప్రసంగించారు వ్యవసాయ యూనివర్సిటీ విస్తరణ విభాగం డైరెక్టరు శ్రీ బాపు రెడ్డి అతిథులకు స్వాగతం పలికారు.

అధ్యయన కేంద్ర వైస్ ప్రిన్సిపాల్ శ్రీ కె. అంకెగౌడా వందన సమర్పణ చేసారు.

చర్చాగోష్ఠిలో జిల్లా పరిషత్ చైర్మన్ సంస్థాయతీ సమితుల అధ్యక్షులు. పిడిలు. వ్యవసాయోత్పత్తి సమితులు, సహకార సంఘాలడిప్యూటీ రిజిస్ట్రార్లు. జిల్లా పరిషత్తుల కార్యదర్శులు. ఇంజనీరుదారులు రైతులుకూడా పాల్గొన్నారు.

నిజామాబాద్ కార్మిక వాడకు విద్యుచ్ఛక్తి సరఫరాలో జాప్యం

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్ జూన్ 6

నిజామాబాదు కిసాన్‌నగర్ లోని పారిశ్రామిక వాడలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేయకపోవడంవల్లనూ నాటిపారం భోత్పత్తులకు అంతరాయమవుతున్నట్లు తెలుస్తున్నది

నిజామాబాదులో పారిశ్రామిక క్షేత్రం నిర్మించడానికి 1960 లో మంజూరు అయిన 15 లక్షల రూపాయల మొత్తంలో ఇప్పటికి 11 లక్షల 10 వేల మొత్తాన్ని వెచ్చించారు బి టైపు భవనాలు 4, సి. టైపు భవనాలు 4. డి. టైపు భవనాలు 12. ఇ టైపు భవనాలు 8నిర్మించారు. ఈ 28 భవనాలలో 18 భవనాలను పారిశ్రామికులకు కేటాయించారు.

కిసాన్‌నగర్ లోని పారిశ్రామిక వాడలో భవనాలనిర్మాణానికి ప్రభుత్వం మూడు లక్షల రూపాయలను మంజూరు చేసిందని ఈ మొత్తంలో ఇప్పటికి లక్ష 27 రూపాయల మొత్తాన్ని మాత్రం భవనాలకై వెచ్చించాలని తెలుస్తున్నది. ఈ భవనాలకు వచ్చేనెలలో విద్యుచ్ఛక్తి అందే అవకాశం వున్నది.

నిజామాబాద్‌లో 10 వేల కిమ్మతుగల నగలు రొఖ్ఖం చోరీ

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్. జూన్ 6

రోజుకి రోజు హెచ్చుతున్న ఎండల వేడిమికి తట్టుకోలేక, రాత్రివేళ ఇంటి యెదుట ఉన్న ఖాళీ స్థలంలో పిడబ్ల్యుడి సూపర్ వైజరు శ్రీ వి.వి. జోషి తన కుటుంబ సభ్యులతో సహా నిద్రపోతూండగా, కొందరుదొంగలుదొడ్డివైపునుండి ఇంట్లో ప్రవేశించి 10 వేలరూపాయలు కిమ్మతుగల వెండి, బంగారు నగలు కొంత రొక్కం ఎత్తుకొని పోయారు ఈ సంఘటనను గురించి పోలీసులకు రిపోర్టు చేశారు.

కంటోన్మెంటు ఆసుపత్రికి జైనశ్రీ సంఘం 30 వేలు విరాళం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు. జూన్ 4

బొల్లారంలోని కంటోన్మెంటు హాస్పిటల్ లో, బయటిరోగుల వార్డునునిర్మించడానికి జైన శ్రీ సంఘం విరాళంగా 30 వేల రూపాయలచెక్కును సమర్పించే సందర్భంలో నిన్నటిరోజున పరోక్షిసినేవి హాలులో ఒక ప్రత్యేక ఏర్పాటు చేశారు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ సభకు అధ్యక్షత వహించారు.

జైన శ్రీ సంఘం అధ్యక్షులు శ్రీ పి ఎల్. భండారి ముఖ్యమంత్రికి ఇతర అతిథులకు స్వాగతంచెప్పుతూ నగరంలోని జైన సంఘ సభ్యులు ఈమొత్తాన్ని విరాళంగా ఇచ్చారని తెలిపారు బయటి రోగులవార్డును నిర్మించడంవల్ల స్థానిక ప్రజలకు సైనిక కుటుంబాల వారికి యెక్కువ ప్రయోజనం కలుగుతుందని ఆయన చెప్పారు. ఇటువంటి సౌకర్యాలు కలిగించడానికి ప్రజలు ఇలా విరాళాలు ఇవ్వడంవల్ల పెక్కు సమస్యల పరిష్కారానికిమార్గం ఏర్పడుతుందని ఆయన చెప్పారు మానవ జీవితానికి వైద్య సహాయం మిక్కిలి ప్రధానం కాబట్టి బొల్లారం పట్టణ ప్రజల సౌకర్యార్థం, బయటిరోగుల వార్డును నిర్మించడం అవసరమని భావించి జైన్ శ్రీ సంఘం ఈ సొమ్మును విరాళంగా ఇచ్చింది. సమావేశానికి అధ్యక్షత వహించడానికి అంగీకరించిన ముఖ్యమంత్రికి చెక్కును స్వీకరించిన కంటోన్మెంట్ బోర్డు అధ్యక్షుడు బ్రిగేడియర్ సయీద్ కి ఆయన కృతజ్ఞత చెప్పడం జరిగింది.

శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈసందర్భంలో భారత పాకిస్తాన్ వివాదాన్ని గురించి ప్రస్తావిస్తూ, మన జవానులు ధైర్యసాహసాలను ప్రదర్శించారు జైన సంఘం ప్రజాసేవకై విరాళం ఇచ్చినందుకు ముఖ్యమంత్రి ఈ సంఘ సభ్యులను అభినందించారు. ప్రజలు ఇటువంటి కార్యక్రమాలలోపాల్గొని, విద్యా వైద్యసౌకర్యాలని స్థానికులతో పభుత్వంతో సహకరించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ముఖ్యమంత్రి, శ్రీ భండారి చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకొని శ్రీమతి సరోజాలోచార్ అప్పటికి కిప్పుడె హాస్పిటల్ నిమిత్తం 2500 రూపాయలు విరాళం ఇచ్చారు.

బ్రిగేడియర్ సయీద్ చెక్కును స్వీకరిస్తూ జైనశ్రీ సంఘం కొచాల్యాన్ని ప్రశంసించారు.

ఈ సందర్భంలో జైన సిద్ధాంతాలను గురించి, జైన సంఘ నాయకులు, ప్రవక్త ప్రసంగించారు.

శ్రీ మానిక్ చంద్ వందన సమర్పణ చేశారు.

నగరంలో నేడు

సికిందరాబాదు తెలుగు సమితిలోని పచ్చిశాసనాంధ్రాశ్రమంలో సాయంత్రం 6-30 లకు శ్రీ గాయత్రీపీఠాధిపతులు శ్రీ విద్యాశంకర భారతి స్వాములవారు గీతాతత్వం గురించి ఉపన్యసిస్తారు

శిరోజాలు రావలెను
కుంకుడు చెయబడి అరవెయబడిన "8 నుంచి 9" వరకు పొడవుండే మానవ శిరోజాలు కావలెను కొనేవస్తాము. కలుపు ప్రమాణాన్ని బట్టి రు. 10-16 కేరాట్ ఆంధ్రభూమి విలేకరికి రాయండి (అం. 2757)

కొత్త అడ్మిషన్స్ 1966-67
హైదరాబాదు నందుగల విద్యానగర్‌లో గల రహీమియా హైదరాబాద్ ఉన్నత పాఠశాలయందు X XI తరగతులలో బాలికలకు కొత్త అడ్మిషన్స్ గలవు. చేరదలచినవారు 10-6-66 లోగా చేరగలరు. నిపుణులగు ఉపాధ్యాయుల ద్వారా తెలుగు భాషలో విద్య నేర్పించ గలరు.
వెంకటరి
రామ్‌లింగమ్
(R 8760)

రు. 10/-కే రేడియో
బ్యాటరీ సెట్టులో పనిచేసే పోర్టబుల్ (ట్రాన్సిస్టరు మా అపూర్వమైన స్కీము పై రు. 10/-కి మాత్రమే లభించగలదు. విశాఖపట్నం జాన్ పి. ఎలి-16 కేరాట్ ఆంధ్రభూమి విలేకరికి రాయండి (అం. 2757)

పోస్టేజి, ప్యాకింగుకు రు. 2-60 అదనం పి.పి.కి వ్రాయండి ఆమోదం కాని పక్షంలో ధరావాపసు ఇవ్వబడును.
AMERICAN TRADING AGENCY,
Durgiana (R-2) Amritsar

నేడే చూడండి!



నవరాత్రి
బసంత్-హైదరాబాద్.
రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-
రామా పిక్చర్ ప్యాలెస్
వరంగల్ నిజామాబాద్
—నవయుగ

విజ్ఞప్తి
మీ సంపాదనలో కనీసం ఒకరోజు సంపాదననైనా జవాహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధికి విరాళంగా ఇచ్చి శ్రీ జవాహర్‌లాల్ నెహ్రూకు ప్రియతమమైన లక్ష్యాలను సాధించడానికి తోడ్పడండి
బి నరోజనీదేవి పుల్లారెడ్డి
పురపాలక సంఘం మేయరు
మరియు
హైదరాబాద్, సికిందరాబాద్ నగరాలకు జవహర్‌లాల్ నెహ్రూ స్మారకనిధి ఆర్గనైజింగ్ కమిటి చైర్మన్

10-6-66 శుక్రవారం ఉదయం
10-30 గంటల ఆటతో ప్రారంభం



దీపక్ హైదరాబాద్ | అలంకార్ సికింద్రాబాద్ | శ్రీనివాస్ వరంగల్
శుక్ర, శని, ఆదివారము రోజూ 4 ఆటలు కలవు ఉ॥ 10-30, మ॥ 2-00, సా॥ 6-00 రాత్రి 9-30

అడ్వాన్స్ బుకింగ్
నెలి నుండి
దీపక్‌లో ఉ॥ 11 గంటల నుండి 1 గంటవరకు
అలంకార్‌లో ఆటల సమయాల యందు కలదు

ఆకాశవాణి

బుధవారం 8-6-1966

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-00 వందేమాతరం, కార్యక్రమ పవరణ 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తి ముక్తావళి 6-50 వాద్యగోష్ఠి; 7-00 తెలుగులో వార్తలు 7-15పద్మాగోపాలకృష్ణన్ 7-45 విఠల్ రావ్ ఎల్లప్పా జాదవ్: క్లారినెట్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పండిట్ జస్‌రాజ్: ఖయాల్ 9-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ॥12-30 కార్మికులకార్యక్రమము (విజయవాడనుండి కిలే) 1-00మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-30 ఆంగ్లంలో వార్తలు 1-40 చిత్ర పర్ పే 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, సుగం సంగీత్. జి. పై దేహి, గోవిందాబాత్, గీత్ కాయ్, సుసీల్ కుమార్ 2-10ఉర్దూలో వార్తలు 2-20 కన్నడపాటలు, 2-30 ప్రసార సమాప్తి.

సా॥ 5-30స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం; వి. పద్మంత 5-50 వద్య పఠనం, పి. జెన్నర్జి, 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ (హైదరాబాద్, కడప లు మాత్రమే) 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 వస్తుశాస్త్రం 6-30 వ్యావసాయిక విషయాలు (విజయవాడనుండికిలే) ధరలు, వాతావరణం, 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు. విరామ సంగీతం 7-30 భారత దర్శనం 7-35 చిత్రసీమ 7-45 కాలచక్రం; మన కర్తవ్యం ప్రసంగం 7-55 విరామ సంగీతం 8-00 నాటిక (మద్రాస్ నుండికిలే) 8-30లలిత సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-45 విఠల్ రావ్ యెల్లప్పా జాదవ్; క్లారినెట్ 10-00 నవరస ఉర్దూలో కార్యక్రమము 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, జనగణమన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి

కడప

333.3 మీ (900 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 10-35 వరకు

శనివారములు మాత్రము సా॥ 5-30 నుండి 11-00

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా॥ 5-30 నుండి రా॥ 9-30 వరకు

89.42 మీ (3356 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉ॥ 6-00 హైదరాబాదు ఎ వలె 7-45 ప్రసార సమాప్తి.

ఉ-00 హైదరాబాదు ఎ వలె 9-0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

43.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె 2-10 గానసుధ మదురమణి అయ్యర్ 2-20 హైదరాబాద్ ఎ వలె 2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)
సా॥ 5-30 హైదరాబాదు ఎ వలె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ ఎ వలె 9-30 హైదరాబాద్ ఎ వలె 9-45 పద్మాగోపాలకృష్ణన్ 10-30 హైదరాబాద్ ఎ వలె 10-35 వాతావరణ సూచన, జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-00 వందే మాతరం, సుప్రభాత సంగీతం ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని (హైదరాబాద్ నుండి కిలే) 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 సూక్తిముక్తావళి హైదరాబాద్ నుండి కిలే) 6-50 వాద్యసంగీతం 7-00 తెలుగులో వార్తలు7-15 హైదరాబాద్ వలె 7-45 హిందీపాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హైదరాబాద్ వలె 9-00 ప్రసారసమాప్తి.

మ॥12-30 కార్మికులకార్యక్రమము బహ్మానాయుడు నాటిక చన కాంతశ్రీ సమర్పణ బెల్లంపల్లిలో గ్రామగని కార్మికుల సంఘం1-00మహిళా సమాజం (హైదరాబాద్ నుండి కిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 లలిత సంగీతం, పద్యపఠనం హైదరాబాద్ నుండి కిలే) 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 వాద్య బృందం 6-15 ప్రాంతీయ వార్తలు 6-25 ప్రసారాశం 6-30 వ్యవసాయిక విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 దీక్ష (హైదరాబాద్ నుండికిలే) 7-25ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7-30 వేణు వాద్యశివిత, ఆంధ్ర ప్రశస్తి రోజులు విశ్వనాథ సత్యనారాయణగారితో పరిచయం పరిచయకర్త, అచ్చంట జానకిరామ్ 8-00 మద్రాస్ బి వలె 8-30 చిత్ర తరంగిణి ఫిల్మ్ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-45 అమృత వర్షిణి, 10-30 ఆంగ్లములో వార్తలు 10-35జనగణమన, ప్రసార సమాప్తి.

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad, Managing Editor & Publisher: K. R. Nandagopal I.M.E.E. Editor: Gora Sastry.

అతి వెడల్పయిన టైర్ రోడ్డును
భద్రతగా అదిమి పట్టును.
టైర్‌స్టోన్ డిలక్స్ ఛాంపియన్ మోటార్ కారు టైర్లలో ప్రసిద్ధమయిన "ర్యాప్-ఎరౌండ్" ట్రెడ్ డిజైన్ 18% ఎక్కువ వెడల్పయినది...అత్యధిక నిలకడ నిమిత్తం-రోడ్డుమీద చాలా ఎక్కువ రబ్బర్‌ను వుంచును, ఏ శీతోష్ణస్థితి యందైనా ఏవిధమైన రోడ్డుమీదనైనా మహా ప్రమాదకరమగు వొంపులు లేక మూలలందు అత్యంత భద్రంగా మీ కారును త్రిప్పగలుగునట్లు అనుకూలించును. ఇదుగో, తుదకు నడిపే సంపూర్ణానందం.
సూపర్-టచ్ రబ్బర్ అదనపు బరీదు అత్యధికశక్తిగల వేలకొలదీ అదనపు మైళ్ల నడకను ఎక్కువసార్లు రీట్రెడ్ చేయించుకోదగిన పదుపాయమును సమకూర్చుచున్నది. నాన్-స్కిడ్ ఏంగిల్ పేటీ ట్రెడ్—జారే ప్రమాదములను తొలగించును.
ర్యాప్-ఎరౌండ్ ట్రెడ్ డిజైన్—రోడ్లమీద ప్రత్యేకంగా మలుపులందు అత్యంత నిలకడను కలిగించుచున్నది.
Firestone టైర్‌స్టోన్ డిలక్స్ ఛాంపియన్ టైర్
'ర్యాప్-ఎరౌండ్' ట్రెడ్ గలది

అదిమి పట్టునట్లు దృఢమును కలిగించును.